## సమస్యలను సత్వరమే పరిష్కరించాలి-కలెక్టర్



**గోనెగండ్ల అక్టోబరు 13 ప్రభాతవార్త**
స్పందన కార్యక్రమంలో ప్రజల ను ంచి వచ్చిన ఆర్జీలను వెంటనే పరిష్కరించేల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్.జి సృజన కి ంద స్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంపీడీవో కార్యాలయం నందు జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో కలెక్టర్ సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ హాజరయ్యారు. ప్రజల నుంచి వచ్చే సమస్య లను, వినతులను వారు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలను బాయాండ్ ఎస్‌ఎల్‌ఏ వెళ్లకుండా పరష్కరించడంలో పాటు పరిష్కరించిన ఆర్జీలను సంబందించిన సంబందిత ఫిర్యాదు దారుని ఫిర్యాదు ముట్టినట్లు రశీదు కూడా తీసుకోవాలని కోరారు. స్పందన ఆర్జీల పరిష్కరించడంలో రి ఓపెన్, అసంతృప్తి కేసులు లేకుండా చుసుకోవాలని కలెక్టర్ కింది ఉద్యోగులకు సూచించారు. ఆర్జీదారుడు సంతృప్తి చెందేలా ఎండార్స్‌మెంట్ స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని అగ్రహారం గ్రామంలో స్మశానం లేక పోవడంతో ఆ గ్రామస్థులు స్మశాన స్థలంను కేటాయించాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అలాగే అలువాల గ్రామ రైతులు తమ పంటలు ఎండిపోతున్నాయి కావున పంటలకు సాగునీరు విడుదల చేయాలని వినతి పత్రం అందజేశారు. అలాగే మండల కేంద్రమైన గోనెగండ్లలో బీసీ బాలుర హస్టల్ ను ఏర్పాటు చేయాలని పలు విద్యార్థుల సంఘాల నాయకులు నాగరాజు, కాజా, రాఘనాథ్‌లు అధికారులకు వినతి పత్రం అందజేశారు. సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, ఎంపీపీ టి.నసూరుద్దీన్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సర్వ పిత్రృ దోష నివారణ..
# మహాలయ అమావాస్య అవతరణ..!

- పిత్రృదేవతలకు పిండ ప్రధానం.. కర్మకాండ విధానం...
- పూర్వీకులను స్మరించడం సంస్కారం.. నేడు అది ఆస్కారం..
- నేడు మహాలయ అమావాస్య..

"ప్రేమ, భక్తి, జ్ఞానం వంటి స్థితులకు నియమం ఉండవచ్చు, ఉండకపోవచ్చు, కానీ ఫలమాశించి చేసే ఏ కర్మకైనా నియమం అవసరం..ఆ నియమాలు తెలిపేదే శ్త్రాసం.. శ్రద్ధతో సశ్త్రాసీయంగా చేసిన శ్రాద్ధం తప్పక ఫలితానిస్తుందని వేద పండితుల అభిప్రాయం.. అందుకనే ఏటా ఏదో ఒక సమయంలో మన పెద్దలను తల్చుకునేందుకు (స్మరించుకొనేందుకు) కొన్ని సందర్భాలను పెద్దలు, వేదపండితులు ఏర్పరచారు..వాటిలో ముఖ్యమైనవి మహాలయపక్షం రోజులు"..

కోసిగి, అక్టోబరు 13, ప్రభాతవార్త
ప్రతి అమావాస్యకు గాలి రూపంలో గానీ, ఇతర ఏ రూపంలోగానీ పిత్రృదేవతలు తమ వారసుల ఇళ్లకు వస్తారనీ, వారు నిర్వహించే శ్రాద్ధ కర్మలకూ, అన్నదానాలకు సంతృప్తులై, ఆయురారోగ్యాలతో, సర్వ సంపదలతో, పిల్లా పాపలతో వర్థిల్లమని మనసారా ఆశీస్సులు అందించి వెళ్తారనీ గరుడ పురాణం చెబుతోంది..ప్రతి అమావాస్యకు ఇలా చేయడం



# గాలీలో దీపం .. గ్రామీణ పశువైద్యం ..!

- వైద్యులు మాత్రమే వుంటారు .. సిబ్బంది వుండరు ..
- ఒక్క డాక్టరుతో ఆసుపత్రి నిర్వహణ- స్వీపరు కూడా లేని దుస్థితి
- ఉన్నతాధికారుల సమావేశాలు, శిక్షణలు, అర్‌బికెల సందర్శనలు ఏలా సాధ్యం ..?
- అవస్థలు పడుతున్న వైద్యులు- ఇబ్బందుల్లో పశుపోషకులు
- చోద్యంచూస్తున్న ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు




గ్రామీణ పశువైద్యం .. గాలీలో దీపంగా మారింది. వ్యవసాయం తరువాత రైతన్నలకు ప్రధాన అధారమైన పాడి పరిశ్రమకు ప్రభుత్వ ప్రోత్సహం కరువైంది. రైతు ప్రభుత్వంగా గొప్పలు చెప్పుకుంటూ, మొబైల్ పశువైద్యశాలలు అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్నా పాలకులు, క్షేత్ర స్థాయిలో పశువైద్యశాలల్లో కనీస సిబ్బంది నియామాకాలు చేపట్టకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. మండలంలో రెండు పశు వైద్యశాలలు వున్నప్పటికీ సరైన సిబ్బంది లేకపోవడంతో మూగజీవాల ప్రాణాలు గాలీలో కలిసి పోతున్నాయి.

**కొలిమిగుండ్ల, అక్టోబరు 13, ప్రభాతవార్త :**
కొలిమిగుండ్ల మండలంలో 23గ్రామ పంచాయతీలు, 32గ్రామాలు నెలకొని వున్నాయి. ఇందులో 12వేల వరకు పాడి పశువులు, 2000ఆవులు, ఎద్దులు, 2లక్షల వరకు గొర్రెలు, మేకలు వుండగా, గాడిదలు, కుక్కలు, కోళ్లు, పందులు ఇలా విభిన్న పశుసంపద మండలంలో పోషించబడుతోంది. అయితే వీటికి రోగమొస్తే మాత్రం వైద్యం చేసే నాథుడే కరువయ్యాడు. పశుసంపదను పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వాలు మండలంలోని కొలిమిగుండ్ల, అంకిరెడ్డిపల్లె గ్రామాల్లో మెయిన్ పశు వైద్యశాలలు ఏర్పాటుచేసి పశువైద్యులను నియమించారు. అదే విధంగా తిమ్మనాయినిపేట, ఎర్రగుడి, చింతల యాపల్లె గ్రామాల్లో జూనియర్ వెటర్నరీ(జెవిఒ) అధికారుల నియామాకంతో పశువైద్యం కొనసాగుతోంది. అయితే ప్రస్తుతం ఏ పశు వైద్యశాలలోను కింది స్థాయి సిబ్బంది అందుబాటులో లేరు. ప్రధానమైన కొలిమిగుండ్ల, అంకిరెడ్డిపల్లె వైద్యశాలకు రెగ్యులర్ ఒక్క డాక్టరు మినహా కనీసం జె.వి.ఒ, ఎల్ఎస్ఒ, రికార్డు అసిస్టెంట్, చివరకు స్వీపరు కూడా అందుబాటులో లేకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది...

• వివరాలు 2లో

## నేటి నుంచి పాఠశాల, కళాశాలలకు..
# దసరా సెలవులు

**నంద్యాల విద్య, అక్టోబరు 13, ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని అన్ని మేనేజ్‌మెంట్‌ల పాఠశాలలకు ఈనెల 14 నుంచి 24వ తేది వరకు సెలవులు ప్రకటిస్తు ఉత్తర్వులు జారీచేసింది. రెగ్యులర్‌గా నడిచే అన్ని పాఠశాలలకు ఈసెలవులు వర్తిస్థాయి. క్రిస్టియన్ మైనార్టీ పాఠశాలలకు ఈనెల 21 నుంచి 24వ తేది వరకు మాత్రమే సెలవులను ప్రకటించింది. సెలవురోజుల్లో నిబంధనలకు వ్యతిరేకంగా ఏవరైనా పాఠశాలలు పనిచేసినట్లు తెలిపినా వారి గుర్తింపును రద్దుచేస్తామని అయా జిల్లా విద్యాశాఖాధికారు లకు ప్రత్యేక ఉత్తర్వులు జారీచేసింది. అన్ని పాఠశాలలు ప్రభుత్వ నిబంధ నల నడుచుకోవా లని విద్యాశాఖ కమిషనరు సురేష్‌కుమార్ ప్రత్యేక ఉత్తర్వులు జారీచేశారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పరిశీలన
# పకడ్బందిగా నిర్వహించండి

- ఈనెల 16 నుంచి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా

**నంద్యాల , అక్టోబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి:**
ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రధమ స్థాయి పరిశీలన ప్రక్రియ పడక్బందిగా నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా అన్ని జిల్లా కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం కమిషన్ కారా ్యలయం నుండి ముఖేష్‌కుమార్ మీనా విడి యోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ విడియో కాన్ఫరెన్స్‌హాల్ నుండి జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్, జేసి రాహుల్‌కుమార్‌రెడ్డి, డిఆర్వో పుల్లయ్య, జడ్పీ డిప్యూటి సిఇఒ సుబా ్బరెడ్డి, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16 నుంచి అన్ని ఏర్పాట్లు సిద్దం చేసుకోవాలని సూచించారు. 20 రోజుల పాటు జరిగే ఈకార్యక్రమంలో చిన్నపొరపాట్లకు తావు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో ఈకార్యక్రమం చేపట్టాలన్నారు. జిల్లాకు వచ్చిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్‌లు, వివి ప్యాట్లకు సంబంధించి రాజకీయ పార్టీ ప్రతినిధులు లేవనెత్తిన అంశా లను పరిష్కరించాలన్నారు. విసి కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈనెల 16 నుంచి పరిశీలన ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు సిద్దం చేసుకోవాలని జడ్పీ సిఇఒ సుబ్బారెడ్డిని అదేశించారు. ఉదయం 9 గంటల నుంచి సాయ ంత్రం 7 గంటల వరకు విధులు నిర్వహించేం దుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు సంబంధిత సిబ్బది సీరియస్‌గా విధులు నిర్వహించేందుకు సిద్దం చేసుకోవాలని, డిఆర్వోను, డిప్యూటి సిఇఒను అదేశించారు. విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తుంపు కార్డులు జారీచేయాలని అదేశించారు.



## అర్జీలను వెంటనే పరిష్కరించండి :జిల్లా కలెక్టరు



**మహానంది, అక్టోబరు 13, ప్రభాతవార్త:**
ప్రజల నుండి వచ్చే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నంద్యాల జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని అన్నారు. మహానంది మండలంలోని తహాశీల్దార్ కార్యాలయం నందు మండలస్థాయి జగనన్నకు చెబుదాం స్పందన కార్య క్రమానికి కలెక్టరు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహానంది మండలంలోని పలు సమస్యల పరిష్కారం కావాల్సి ఉండగా పలు సమస్యలు పరిష్కరించకుండా నాన్చుడి దోరణిలో లేకుండా సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. మండలంలో రెవిన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. వాటిని వెంటనే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లేకుండా చూడాలన్నారు. సచివాలయ ఉద్యోగులు సమయ పాలన పాటించాలని, స్పందన ప్రతిరోజు 3 గంటల నుంచి 5 గంటల వరకు సచివాలయంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. పిఎం కిసాన్ ఈకేవైసీకి చెందిన 132 ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈకెవైసీ, జగనన్న చెబుదాం అర్జీదారులు సంతృప్తిచెందారా లేదా అని వారి వద్ద నుండి తంబు వేయించాలన్నారు. అలాంటి 70 వరకు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పూర్తిచేయాలని అధికారులను అదేశించారు. ఎంఇఒ, వెలే ్ఫర్ అసిస్టెంటులు పాఠశాలకు వెళ్లె విద్యార్థులు డ్రాప్‌అవుట్ కాకుండా చూచి సక్రమంగా నిర్వహించాలని అధికారులను అదేశించారు. బోయలకుంట్ల నుంచి మహానందికి వచ్చే దారి గుంతలమయంగా ఉందని వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు అర్జీలు ఇవ్వడం జరిగింది. ఇటీవల బోయలకుంట్ల, మహానంది దారిలో రోడ్డుసరిగా రాత్రి దొంగతనాలు జరగడం పరిపాటిగా మారింది. రోడ్డు మరమ ్మత్తులు చేయిస్తే ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని ప్రజలు కలెక్టరుకు అర్జీలు అందజేశారు. ఈకార్యక్రమంలో జేసి రాహుల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులు, డిప్యూటి సిఇఒ సుబ్బామరెడ్డి, ఎంపిపి యశ్వసినిరెడ్డి, జడ్పీటిసి మహేశ్వర్‌రెడ్డి, తహాశీల్దార్ జనార్ధన్‌శెట్టి, ఎంపిడిఓ శివనాగజ్యోతి, ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విశేషంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్13, ప్రభాతవార్త**
లోక కలా ్యణం కోసం దేవస్థానం శుక్రవారంనాడు సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ ్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మ వార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది. ఊయలసేవను పురస్క రించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ, పుష్పార్చనలు జరిపించబడ్డాయి.



## గంజాయి తరలిస్తున్న ముగ్గురు
# నిందితులు అరెస్టు

- మూడున్నర కిలోల గంజాయి, 184 సెల్‌ఫోన్లు, రెండు మారుతి సిఫ్ట్‌కార్లు స్వాధీనం
- జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి



**నంద్యాల క్రైం, అక్టోబరు 13, ప్రభాతవార్త:**
అక్రమంగా గంజాయి తరలిస్తున్న వాజిద్‌ఖాన్ నూహోఫ్ జిల్లా హర్యాన రాష్ట్రం, షరిఫ్‌ఖాన్ బందర్‌వాస్ నగిన తాలూక హర్యాన, సునిల్ దాస్ మహారాష్ట్రకు చెందిన అక్రమంగా గంజాయి తరలిస్తు రాబడిన సమాచారం మేరకు అరెస్టుచేశామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేఖరుల సమావేశాన్ని అడిషనల్ ఎస్పీ జి రాముడు, ప్రవీణ్‌కుమార్, సిఐ రామకృష్ణతో పాటు కలిసి నిందితుల వివరాలు వెల్లడించారు. ఈసందర ్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిందితుల నుంచి 50.10.816 లక్షల విలుగల, 184 సెల్‌ఫోన్లు, రెండు మారుతికార్లు, మూడున్నర కిలోల గాంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరందరు వివిధ రాష్ట్రాల్లో పొరుగు రాష్ట్రాల్లో అనేక నేరాలకు పాల్పడినట్లు తెలిపారు. ఐటిసి మేనేజర్ బల్జింత్ సింగ్ ఫిర్యాదు మేరకు ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. సెల్ ఫోన్లు తీసుకుని వెళ్లడంలో అత్యంత ముఖ్యమైన సూత్రదారుడు హర్యాన రాష్ట్రానికి చెందిన నయిమ్ అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, ఆర్మీ రిజర్వు ఇన్‌స్పెక్టరు సుధాకర్‌లు పాల్గొన్నారు.

## కలెక్టరుకు జేసికి ఆహ్వాన పత్రాలు అందజేసిన శ్రీశైల ఈఓ

**నంద్యాల, అక్టోబరు 13, ప్రభాతవార్త:**
శ్రీశైల భ్రమరాంభ మల్లిఖార్జున స్వామి దసరా ఉత్సవాల మహోత్సవ కార ్యక్రమం సందర్భంగా ఈనెల 15 నుంచి 24వ తేది వరకు జరిగే ప్రత్యేక ఉత్సవాలకు శ్రీశైల దేవస్థానం ఇఓ పెద్దిరాజు కలెక్టరు చాంబర్‌లో ఆహ్వానపత్రికను జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్‌కు అందజేశారు. జాయింట్ కలెక్టరు రాహుల్‌కుమార్‌రెడ్డికి కూడ ఆహ్వానపత్రిక అందించారు. ఉత్సవాల్లో నిర్వహణ ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో వారికి వివరించారు. భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా చర్యలు చేపట్టాలని వారు సూచించారు.



## నేడు సూర్యగ్రహాణం..!

: ఇలాంటి గ్రహణం చూడాలంటే 23 సంవత్సరాలు ఆగాల్సిందే..



హిందూ ధర్మంలో గ్రహణాలకు చాల ప్రాముఖ్యత ఉంది. ఈగ్రహణం వెనుక ఒక అధ్యాత్మిక కారణం ఉందని ఖగోళశాస్త్రజ్ఞ లతో పాటు పలువురు నమ్ముతారు. సైన్స్ ప్రకారం భూమి, సూర్యుని మార్గం మధ్య చంద్రుడు వచ్చినప్పుడు సూర్యగ్రహణం సంభవిస్తుంది. అక్టోబరు నెలలో రెండు వారాల వ్యవధిలో సూర్యచంద్ర గ్రహణాలు రెండు ఏర్పడనున్నాయి. సూర్యగ్రహణం శనివారం ఏర్పడనుంది. ఈగ్రహణం సర్వపిత్ర అమవాస్యనాడు వస్తుంది. అంతే కాదు సూర్యగ్రహణం, శని అమవాస్యరోజున ఏర్పడనుంది. దీంతో ఈరోజు మతపరమైన ప్రాముఖ్యత ఉందని అయితే ఈసూర్యగ్రహణం భారతదేశంలో కనిపించదని ఖగోళ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

**నంద్యాల విద్య, అక్టోబరు 13, ప్రభాతవార్త:**
**రింగ్ అఫ్ ఫైర్ గ్రహణం:** ఈగ్రహణాన్ని రింగ్ అఫ్ ఫైర్ అని పిలుస్తారు. ఎందుకంటే ఈగ్రహణ సమయంలో చంద్రుడు, భూమి, సూర్యుని మధ్యకు వెళ్లె సమయంలో సూర్యుని దూరం సగటు కంటే ఎక్కువగా ఉండడం వల్ల సూర్యుడు అతి చిన్నగా కనిపిస్తాడు. ఫలితంగా సూర్యుని బయట భాగం మాత్రమే కనిపిసో ్తంది. మధ్యభాగం పూర్తిగా చంద్రునిచే కప్పబడి రింగ్ అఫ్ ఫైర్ ప్రభావాన్ని సృష్టిస్తుంది. సూర్యగ్రహణం నేడు రాత్రి 8.34 గంటల ప్రారంభమైన తెల్లవారుజామున 2.25 గంటలకు ముగిసిపోతుంది. ఈసూర్యగ్రహణ భారతదేశంలో కనిపించదు. అయితే ఉత్తర అమెరికా, కెనాడ, బ్రిటీష్, మెక్సికో, కోలంబియా, అర్జేటినా, క్యూబ, వెనజుల, జైమైకా తదితర దేశాల్లో కనిపిస్తోంది. సూర్యగ్రహాన్ని నేరుగా చూడకూడదని సూర్యగ్రహణంలో యూవి కిరణాలు నేరుగా కళ్ళకు తాకి రెటినాకు పొరకు తీవ్ర నష్టం కలిగిస్తాయి. గ్రహాన్ని వీక్షించడానికి కెమెరాలు, టెలిస్కోప్, అప్టికల్ పరికరాలు ఉపయోగించాలని శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు.

## అక్రమ అరెస్టుకు నిరసనగా శాంతిర్యాలీ..



**కర్నూలు న్యూసిటి, అక్టోబరు 13, ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తు 15-10-2023 శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కర్నూలు, నంద్యాల జిల్లాల పార్లమెంటు అధ్యక్షులు బిటి నాయుడు, మల్లెల రాజశేఖరులు పేరొ ్కన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో (కర్నూలు, నంద్యాల జిల్లాలు కలిసి) కర్నూలు నగరంలోని ఎస్‌టిబిసి కళాశాల మైదానం నుంచి సంఘీభావ శాంతి ర్యాలీ నిర్వహించేందుకు ఉమ్మడి కర్నూలు జిల్లా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల తెలుగుదేశం పార్టీ పార్లమెంటు, అసెంబ్లీ ఇంచార్జీలందరు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజవంతం చేయాలన్నారు. ఈర్యాలీ ఎస్‌టిబిసి కళాశాల మైదానం రోడ్డు నుంచి ఐదు రోడ్ల కూడలి మౌర్యాఇన్ రాజ్‌విహార్ మీదుగా జిల్ల కలెక్టరు కారా ్యలయం ఎదురుగా వున్న కీ.శే.ఎన్‌టి రామారావు విగ్రహం దగ్గరకు చేరుకోవడం జరుగుతుందన్నారు. మీ పాటు మీ నియోజకవర్గ క్యాడర్‌తో పాటు కార్యక్రమానికి హాజరయి విజయవంతం అయ్యేందుకు మీ సహాయ సహకారాలు అందజేస్తారనిన భావిస్తున్నట్లు తెలిపారు.

## అత్తాంటివారి వేధింపులతో వివాహిత ఆత్మహత్య



**బేతంచెర్ల, అక్టోబర్13, ప్రభాతవార్త:**
పట్టణంలోని దుర్గాపేటలో నివాసముంటున్న మంగలి శిరీషా(28)అనే వివాహిత అత్తాంటివారి వేధింపులు తాళలేక శుక్రవారం ఉరివేసు కుని ఆత్మహత్య చేసుకుం దని మృతురాలి తల్లి లక్ష్మిదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ శివశంకర్ నాయక్ తెలిపారు. గుంతకల్‌కు చెందిన లక్ష్మిదేవి, రామాంజనేయులు కూతురైన శిరీషాకు బేతంచెర్ల దుర్గాపేటకు చెందిన లక్ష్మిదేవి, శ్రీరాములు కుమారుడైన మహేష్‌తో వివాహమైంది. మహేష్ మద్యానికి బానిసై శిరీషాను వేధిస్తుండడంతోపాటు అతని తల్లిదండ్రులు లక్ష్మిదేవి, శ్రీరాములు అదనపు కట్నం కోసం వేధించడంతోనే తమ కుమార్తె ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తల్లి ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# ' గాలీలో దీపం .. గ్రామీణ పశువైద్యం ..!'

**(తరువాయి)** స్వీపరు మొదలు కొని, అన్ని రకాల పనులు స్వయంగా డాక్టర్లు చేసుకోవాల్సి రావడాన్ని పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇక డాక్టరుకు డివిజన్ మీటింగ్స్, జిల్లా స్థాయి మీటింగ్స్, వివిధ రకాల శిక్షణా కార్యక్రమాలు, స్పందన, మండల్ మీట్, రికార్డుల నిర్వహణ, రైతు భరోసా కేంద్రాల సందర్శన ఇలా అనేక ఇతర పనులు చేయాల్సి వుంటుంది. ఈ సమయంలో ఆసుపత్రికి తాళం వేయడం తప్ప మరొక దారిలేని పరిస్థితి. అదనపు పనులు, ఉద్యోగ బాధ్యతల వత్తిడితో పశువైద్యాధికారులు తీవ్ర వత్తిడిని ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. దీంతో ఆసుపత్రుల్లో పశువులకు సరైన వైద్య సేవలు అందని పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. మరోవైపు గ్రామాల్లో అందు బాటులో వుండే గోపాలమిత్రలు, ఇతర సిబ్బందిపై పర్యవేక్షణ లేకపోవడంతో పశువైద్యం అటకెక్కింది. దీంతో పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పశువులకు చిన్నపాటి అరోగ్య సమస్య వచ్చినా, నోరులేని జీవాలు కావడంతో ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు కూడా సిబ్బంది నియమాకంపై నోరుమెదపకుండా వుండడం, పశువైద్యం పట్ల నిర్లక్ష్యం వహించడం బాధాకరమని మండలప్రజలు వాపోతున్నారు. మండలంలోని నందిపాడు, కల్వటాల, తిమ్మనాయినిపేట, కోటపాడు, అబ్దులాపురం, తోళ్లమడుగు, ఎర్రగుడి, నాగిశెట్టిపల్లె, పెట్నికోట తదితర గ్రామాల్లో చాలా కుటుంబాలు పాడి పరిశ్రమ, గొర్రెల పెంపకంపై అధారపడి జీవిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో పశువైద్యశాలల్లో సిబ్బంది లేకుండా వుండడం రైతులను తీవ్ర అందోళనకు గురిచేస్తోంది. ప్రస్తుతం పశువులు, గొర్రెలు, మేకలు అధిక ధరల్లో వున్నాయని అరోగ్య సమస్యల వల్ల అవి మరణిస్తే యజమాన్య కుటుంబాలు రోడ్డున పడాల్సిందేనని అవేదన వ్యక్తంచేస్తున్నారు. పశువైద్య శాలలో ఒకే ఒక్క డాక్టరు వుండగా అయన ఏ పరిస్థితుల్లో రాకపోయినా ఇక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ందేనని రైతులు వాపోతున్నారు. దీంతో పశువైద్యశాలల్లో సిబ్బంది కానరావడంలేదు. కనీసం అటెండరు, స్వీపరు కూడా లేకపోవడంతో వైద్యశాలలు తాళాలు కూడా తీయని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని పశువైద్యశాలల్లో సిబ్బందిని నియమించాలని రైతులు కోరుతున్నారు. మరోవైపు పశువైద్యశాలల్లో మందులు కూడా పూర్తి స్థాయిలో అందుబాటులో వుండడంలేదని రైతులు వాపోతున్నారు. ఏది కావాలన్నా బయట కొనుగోళు చేయాల్సిన పిస్థితులు నెలకొన్నాయని పశు పోషకులు వాపోతున్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో పేదప్రజలకు మెరుగైన వైద్యం

**ఆస్పరి, అక్టోబరు 13, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదప్రజలందరికి మెరుగైన వైద్యం తమ ఇంటి వద్దనే అందుతుందని డాక్టర్ రఘురాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బనవనూరు గ్రామంలో సర్పంచ్ పెద్దిరెడ్డి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందించేందుకే ప్రజల వద్దకే వైద్యులు వచ్చారని ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందచేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్య సమస్యలున్న వారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండ ఉచిత వైద్యం అందుతుందన్నారు. దాదాపు 250మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. డాక్టర్లు బాలకృష్ణారెడ్డి, గీతావాణి, కల్పనలు పాల్గొని వైద్యసేవలు అందించారన్నారు. రోగులకు రక్తపరీక్షలు తీసి షుగర్, బిపి, కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిఒక్కరు తమ ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు చికిత్స చేయించుకుని కాపాడుకోవాలన్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వినర్ హసన్, ఉప సర్పంచ్ వెంకటేష్, బాలయ్యశెట్టి, పంచాయతీ కార్యదర్శులు రామ్మూర్తి, సహారా బాను, సిహెచ్ఓ భాస్కర్, ఎంఎల్‌హెచ్‌పి మహాలక్ష్మి, విఆర్ఓ శేషమ్మ ఏఎన్ఎంలు, ఆశాలు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వ పిత్రృ దోష నివారణ.. మహాలయ అమావాస్య అవతరణ..!

**(తరువాయి)** సాధ్యం కానివారు మహాలయ పక్షంలోనైనా పితృకర్మలు నిర్వర్తించాలనేది శాస్త్రవచనం అని పూర్వులు నిర్దేశించారు. అందుకే హిందు సంప్రదాయం ప్రకారం పూర్వీకులను తల్చుకోవడం సంస్కారం అన్నది మాత్రం కాదనలేం కదా.. అందుకు ఓ సందర్బమే మహాలయ పక్షం..భాద్రపద బహుళ పాడ్యమి నుంచి అమావాస్య వరకూ వచ్చే 15 రోజుల కాలాన్నీ మహాలయ పక్షమని అంటారని పండితులు తెలుపుతున్నారు..ఇందులో భాగంగా సెప్టెంబరు 30వ తేది నుండి అక్టోబరు 14వ తేది అమావాస్య వరకు మహాలయ పక్షంగా వచ్చిందని వేద పండితులు తెలుపుతున్నారు..ఈ మహాలయ పక్షంలో మరణించిన పితృదేవతలకు వారివారి వారసులు తర ్పణాలు విడుస్తారు..కనుకనే దీనిని పితృపక్షమని కూడా అనవచ్చని పేర్కొంటున్నారు..ఈ పక్షంలో తర్పణాలని విడిస్తే దోషాలన్నీ తొలగిపోతాయని నమ్మకం..ఈ పదిహేను రోజులు పితృకర్మలకు అత్యంత పవిత్ర దినాలుగా ఆచరిస్తారు..మహాలయ పక్షంలో శ్రాద్ధకర్మలు తప్పని సరిగా నిర్వహించాలి..దానికి శక్తి, స్థోమత లేనప్పుడు యాచించైనా చేయాలన్నదే సంప్రదాయం, హిందూ సనాతన ధర్మం..

మహాలయ పక్షంలోని ఒక్కో రోజుకీ ఒక్కో ప్రత్యేకత ఉన్నట్లు పురాణాలు చెబుతున్నాయి..ఒక్కో కారణంతో మరణించిన వారికి ఒక్కో రోజును కేటాయించారు. సంవత్సరం క్రితం చనిపోయిన వారికి, భర్త ఉండగానే చనిపోయిన వారికీ, పిల్లలకీ, అర్థంతరంగా చనిపోయిన వారికీ..ఇలా ఒకొక్కరికీ ఒక్కో తిథినాడు తర్పణం విడవడం మంచిదని చెబుతారు. ఇలా కుదరకపోతే చివరి రోజు వచ్చే అమావాస్య నాడు తర్పణం వీడవచ్చని చెబుతారు..కాలం చేసిన పెద్దవారిని తలుచుకుని వారి పేరిట పితృకర్మలు, దానధర్మాలు చేస్తుంటారు. ప్రధానంగా తల్లిదండ్రులను దైవంతో సరిపోల్చారు..అంటే మాతృదేవోభవ, పితృదేవోభవ అని వేదోక్తి.. దైవ సమానులైన తల్లిదండ్రులు ఈ లోకాన్ని వదిలి వెళ్లిన తరువాత కూడా తప్పకుండా వారికి వైదికంగా శ్రాద్ధకర్మలు చేయాలి. తర్పణాలు, పిండ ప్రదానాలు చేయడం వల్ల వంశాభివృద్ధి కలుగుతుందనీ, పితృదేవతల పట్ల తెలిసో తెలియకో చేసిన అపరాధాలకు క్షమాపణ లభిస్తుందనీ, వారి ఆశీస్సులతో సర్వ శుభాలు చేకూరుతాయని పురాణాలు చెబుతున్నాయి.. కొన్ని వర్గాల వారికి అబ్దికాల లాంటి విదులు ఉన్నాయి.. మరికొన్ని వర్గాల వారికి ఉండవు..కానీ అన్ని వర్గాల వారూ మాత్రం తమ పెద్దలను స్మరిస్తూ మహాలయ పక్షంలో పిండ ప్రదానాలు చేస్తారు..తర్పణాలు వదులుతారు..మరో విశేషం ఏమిటంటే సొంత కుటుంబానికి చెందిన పెద్దలతో పాటు స్వర్గస్తులైన బంధు, మిత్రులకు కూడా మహాలయ పక్షంలో పిండ ప్రధాన తర్పణాది విధులు నిర్వర్తించవచ్చు, అన్నదానాలతో పాటు బియ్యం తదితర సరుకులు, ధన వస్తు రూపంలో దానాలు చేయడం వల్ల శ్రేయస్సు కలుగుతుందన్నది పెద్దల మాట.. ఇక మనకి రక్త సంబంధం లేని గురువులు, స్నేహితులకు కూడా ఈ సమయంలో తర్పణాలను వదలవచ్చుని, కొందరికి పుత్రులు లేకపోవడం వల్ల శ్రాద్ధకర్మలు జరగకపోవచ్చు.. అలాంటి వారికి కూడా ఈ సమయంలో తర్పణాలను విడవ వచ్చని ఆచార్యులు తెలుపుతున్నారు..

**పితృపక్ష పుణ్య కాలం:** ఈ పదిహేను రోజులు పితృపక్ష పుణ్యకాలంగా పరిగణిస్తారు.. ముఖ్యంగా పితృ దేవతల రుణం తీర్చుకునే క్రమంలో పితృకార్యాలన్ని క్రమం తప్పకుండా భక్తి శ్రద్దలతో చేసే వారికి తిరుగుండదని ధర్మం చెబుతోంది.. విష్ణుపురాణంలో చెప్పబడిన ప్రకారం పితృదేవతార్చనను అంటే బ్రాహ్మణులను పిలిచి భోజనం పెట్టుట..ఇది చేయలేని వారు కనీసం ఎనిమిది నువ్వుల గింజలను చేతి వేలికి అద్దుకుని నీరు విడినా సంతోషిస్తామని పితరులు పితృగీతలో చెప్పబడినట్లు తెలుపుతున్నారు.. గోవు సేవ చేసి ఒకరోజు ఆవు ఎంత తింటే అంత మేత ఎక్కడ నుంచైనా గడ్డి కోసుకువచ్చి వేయమని చెబుతున్నారు.. మనసుకు సంతోషంగా, ఆర్థిక భారం లేకుండా ఎవరైనా ఒక పేదవాడికి ఒకరోజు భోజనద్రవ్యాలు లేదా ధనం ఇవ్వమని విష్ణుపురాణం చెబుతోంది..లేకపోతే నల్లచీమలకు అదీ కాకుంటే కాకులకు ఆహారం ఇవ్వాలి.. ఇలా ఏదో ఒక మార్గంలో విధి విధానాలను ఆచరించి పితృదేవతల కృపకు పాత్రులు కావాలి..

**శ్రాద్ధ కర్మలకు స్తోమత లేకుంటే ఏమి చేయాలి:** ఈ మహాలయ అమావాస్య సమయంలో శ్రాద్ద కర్మలను చేయటానికి కావాల్సింది ఆర్థిక స్తోమత కాదు.. శ్రద్ద..శ్రద్ధతో చేసేదాన్ని శ్రాద్ధము అంటారు.. మనకి ఉన్న అవకాశం, ద్రవ్యంను బట్టి శ్రద్ధా భక్తులతో చేసేది శ్రాద్ద కర్మ.. స్తోమత కలవారు వివిద రకాల వంటకాలతో, లేనివారు పరిమితమైన వంటకాలతో శ్రాద్ధం పెడుతారు.. శక్తి లేకుంటే సద్ బ్రాహ్మణునికి భోజనం పెడుతారు.. ఆశక్తి కూడా లేనివారు బ్రాహ్మనుడికి పండ్లు ఇచ్చి దండం పెడుతారు.. అదీ లేని వారు తమ తల్లిదండ్రుల పేరు మీద పిడికెడు గడ్డి ఆవుకు పెట్టి దండం పెడుతారు.. ఆ మాత్రం కూడా శక్తి లేని వారు నదీ తీరానికో, బావి దగ్గరకో వెళ్లి రెండు చేతులూ పైకెత్తి భోజనం పెట్టగల శక్తి లేని వాడినని తన విన్నపాన్ని స్వీకరించి శ్రద్ధా, భక్తులను చూపి క్షమించి, సంతోషించమని పితృ దేవతలను వేడుకుంటారు..ఇక ఏమాత్రం శక్తి ఉన్నా ఏనాడు శక్తివస్తే ఆనాడు తిథి వారాలతో పనిచేకుండా పితృశ్రాద్ధం చేస్తామని దండం పెట్టి స్నానం చేయాలి. స్తోమత ఉండి కూడా శ్రాద్ధం చేయని వారిని పితృదేవతలు త్వరలోనే స్తోమత లేని వారిగా చేస్తారు..దీనిపై పురాణాల్లో ఒక నీతికథను చెప్పవచ్చు.. తన శిష్యుడైన రాజును చూడటానికి ఒక మహర్షి వెళ్లగా అధికార మదంతో మహర్షిని కలవడానికి తనకు తీరిక లేదని చెప్పిన రాజుకు త్వరలోనే తీరిక కలుగుతుందని తనని చూడటానికి స్వయంగా రావచ్చు అని చెప్పి వెళ్లిపోయాడు మహర్షి.. కొద్ది రోజులకి శత్రురాజుల దాడితో తరిమి వేయబడ్డ రాజు అప్పుడు తన గురువైన మహర్షిని కలవడానికి వెళ్లాడు.. అందుకే ఉన్న సంపదను, శక్తిని లేదని చెప్పరాదు.. లేని దాన్ని ఉన్నట్టుగా చూపకూడదు.. ఉన్నంతలో శ్రద్ధా భక్తులతో పితృ దేవతలను ఆరాదించటే శ్రాద్ధం..అదీ మహాలయ అమావాస్య పక్షంలో చేసే కర్మకాండం..

## వైద్యసేవలందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష



**పత్తికొండ, అక్టోబరు 13, ప్రభాతవార్త**

నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలం దించేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చక్రాల గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపును ఎమ్మెల్యే పరిశీలించారు. వైదయ సేవలందుకునేందుకు వచ్చిన వారందరిని పలకరించి ఆరోగ్య పరిస్థితులపై ఆరాతీశారు. మెరుగైన వైద్యసేవలందించాలని వైద్యాధికారులను ఆమె కోరారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో వైద్య వ్యవస్థను బలోపేతం చేసిందన్నారు. మెడికల్ కళాశాలలు, ఆసుపత్రుల ఏర్పాటు, వైద్యులు, సిబ్బంది నియామకం, తల్లీబిడ్డ సంరక్షణ పథకాలు, పౌష్టికాహారం పంపిణీ, ఆరోగ్యశ్రీ, 108, 104సేవలు తదితర సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టి వైద్య రంగానికి పెద్దపీత వేశారన్నారు. గ్రామంలో గర్భిణులు, చిన్నపిల్లలు, మహిళలు, వృద్దులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. 30మందికి కంటి పరీక్షలు చేయగా 7మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాసు, చక్రాల సర్పంచ్ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి నరసిం హుడు, రామకృష్ణ, డాక్టర శ్యామల, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, వైసిపి నాయకులు, జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, మండల కన్వినర్ నాగరాజు, ఎస్‌టి సెల్ నాయకులు భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యం కోసం సేవ.. ఆకుల సలాం

: నిత్యం రద్దీగా ఉండే ప్రభుత్వ కార్యాలయాల ముందు కల్వర్టుకు మర్మత్తుల పనులు

: పేదల ప్రజలకు అండగా నిలవడమే లక్ష్యం

: అభివృద్ధి ఆర్థికసహాయం అందించడంతో ముందుంటా



**ఆత్మకూరు అక్టోబర్13, ప్రభాతవార్త:** నిత్యం ప్రజలు రద్దీగా ఉండే ప్రభుత్వ కార్యాలయాల ముందు ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూడలేక ప్రజల కోసం సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుంటానని ఆకుల సలాం తెలిపారు. శుక్రవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు శిథిలావ్యవస్థలో ఉన్న కల్వర్టు దాటలేక ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతూ మూడు రోజుల క్రితం ఓ వృద్దురాలు క్రిందపడడంతో ఆమెకు కానరాని గాయాలు తగిలాయని గుర్తు చేశారు. అందుకోసమే ప్రజల సౌకార్యార్థం కోసం ఈ పనులు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. అభివృద్ధి, ఆర్థిక సహాయం లేని పేద ప్రజలకు తమ వంతు సహాయసహాకరాలు అందించడంలో ముందుటనన్ని తెలియజేశారు. పేద ప్రజలకు మంచిసేవలు అందించిన్నప్పుడే సమాజంలో సేవలను గుర్తించి ప్రజలే దేవుళ్లగా ఉంటారని తెలిపారు. తహశీల్దార్ కార్యాలయం, సబ రిజిస్ట్రర్ కార్యాలయం, ఐసిడిఎస్, గ్రంధాలయం, పదవి విరమణ ఉద్యోగుల అసోషియేసన్ కార్యాలయం, వ్యవసాయ, హౌసింగ్, బిఎస్ఎన్ఎల్ కార్యాలయాలు ఉండడంతో ప్రజలు తమ అవసరాలకు నిత్యం ఈ దారే పైనే వెళ్లాల్సి ఉంటుందని వివరించారు. ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం చేయడంలో ఎల్లావేళ్లాల నా వంతు సహాయ సహాకారలు అందిస్తానని ప్రజలకు తెలియజేశారు. వీరి వెంటా ప క్రు, రజాక్, హుసేన్, నారాయణ, తదితరులు పాల్గోన్నారు.

## జగనన్న గోరుముద్ద పరిశీలన



**గడివేముల, అక్టోబర్13, ప్రభాతవార్త ;** గడివేముల మండలంలోని గడిగరేవులలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న జగనన్న గోరుముద్ద కార్యక్రమాన్ని ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప పరిశీలించారు. గోరుముద్ద గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చాలా బాగుందని సమాధానం చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజేంద్రప్రసాద్, ఇన్‌చార్జి హెచ్ఎం దస్తగిరమ్మ, పంచాయతీ కార్యదర్శి మాబాషా, గ్రామ సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాటసాని తిరుపాల్‌రెడ్డిని కలిసిన అవుకు ఎస్ఐ

**బనగానపల్లె, అక్టోబర్13, ప్రభాతవార్త:** అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిని అవుకు ఎస్ఐ విశ్వనారాయణ యాదవ్ మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. అవుకు మండల ప్రజల శాంతిభద్రతల పై ప్రత్యేకంగా దృష్టిసారించాలని మరికొన్ని విషయాల పై కాటసాని తిరుపాల్‌రెడ్డి ఎస్ఐకు సూచనలు చేశారు. అనంతరం శ్రీశ్రీశ్రీ అవధూత కాశినాయన ముఖ్య శిష ్యుడు గణపతి నాయన ఆశీర్వదం అవుకు ఎస్ఐ విశ్వనారాయణ తీసుకున్నారు.

## చదువులతోపాటు క్రీడలు కూడా అవసరం

**బనగానపల్లె, అక్టోబర్13, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలోని రవ్వలకొండ సమీపంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ రామలక్ష్మి తెలిపారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని ఎస్పీజీ హైస్కూల్ నందు జరిగిన అండర్-14 చెస్ పోటీల్లో 7వ తరగతి విద్యార్థి ఎం. పరమేష్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. అలాగే కర్నూలు జిల్లా కేంద్రంలో సీఎస్ఏ అవుట్‌డోర్ స్టేడియం నందు జరిగిన అండర్-14 ఫుట్‌బాల్ విభాగంలో 8వ తరగతి విద్యార్థి ఆర్. సాయిరామ్ నాయక్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయా ్యరని ఆమె తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని ఆమె అన్నారు. రాష్ట్రసా ్థయికి ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ రామలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు సిరాజున్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## వైసీపీ నాయకుడిని పరామర్శించిన గుండం శేషిరెడ్డి



**బనగానపల్లె, అక్టోబర్13, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు అబ్దుల్లాపురం వెంకటరమణ అనారోగ్యానికి గురై చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండం శేషిరెడ్డి వెంకటరమణ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట సచివాలయ కన్వీనర్ వడ్డె వెంకటేష్, తెలుగు వెంకటగురువయ్య ఉన్నారు.

## యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

– యాగంటి క్షేత్రానికి పాదయాత్రగా తరలివెళ్లిన టీడీపీ శ్రేణులు

**బనగానపల్లెరూరల్, అక్టోబర్13, ప్రభాతవార్త:** టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయం నుండి ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ యాగంటి ఉమామహేశ్వరస్వామి దేవస్థానానికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి అధ్యక్షతన టీడీపీ శ్రేణులతో కలిసి యాగంటికి పాదయాత్ర చేశారు. నారా చంద్రబాబు నాయుడు త్వరలోనే జైలు నుండి బయటకురావాలని బీసీ ఇందిరారెడ్డి స్వామివారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడును ఈ వైసీపీ ప్రభుత్వం కేవలం కుట్రపూరితంగానే అక్రమంగా అరెస్ట్ చేశారని ఆమె ఆరోపించారు. ఇందులో భాగంగానే ఈ వైసీపీ ప్రభుత్వం, సీఐడీ అధికారులు చంద్రబాబు నాయుడు చేసిన అవినీతి పట్ల ఆధారాలు చూపించలేకపోతున్నరన్నారున. గత టీడీపీ హయాంలో నారా చంద్రబాబు నాయుడు మన రాష్టానికి ఎన్నో కంపెనీలను తీసుకురావడం జరిగిందని ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చాలా వరకు కంపెనీలు మూతపడిపోవడంతో యువకులకు ఉద్యోగావకాశాలులేక ఇబ్బందులకు గురవుతున్నరన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు శీనయ్య, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి, టీడీపీ యువనాయకులు కాట్రెడ్డి మల్లికారు ్జనరెడ్డి, సంగు శంకేశ్వరరెడ్డి, నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, నంద్యాల జిల్లా తెలుగు యువత కార్యదర్శి ఎర్రబోలు పవన్‌కుమార్‌రెడ్డి, లాయర్ నాగేంద్రారెడ్డి, బొబ్బల గోపాల్‌రెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, అభిరుచి మద్దిలేటి, కోవెలకుంట్ల అమర్‌నాథ్‌రెడ్డి, యనకండ్ల ఖాదర్, రాళ్లకొత్తూరు నారాయణ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కర్నూలు డిసిసి అధ్యక్షునిగా బాబురావు



**కర్నూలు అర్బన్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా కే బాబురావును అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా మల్లిఖార్జున ఖర్గే అదేశాల మేరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ రాష ్ట్రంలోని వివిధ జిల్లాలకు నూతన అధ్యక్షులను నియమించారు. అందులో భాగంగా నంద్యాల జిల్లాకు కె లక్ష్మీనరసింహాయాదవ్‌ను రెండవ సారి, కర్నూలు జిల్లా నూతన అధ్యక్షునిగా బాబురావును నియమించడం జరిగింది. బాబురావు ప్రస్తుతం మంత్రాలయం అసె ంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జిగా పనిచేయుచున్నారు.

## రాజకీయ కక్ష్యతోనే చంద్రబాబు అరెస్టు

**ఆస్పరి, అక్టోబరు 13, ప్రభాతవార్త**

టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును వైసిపి ప్రభుత్వం రాజకీయ కక్ష్యతోనే అరెస్టు చేసిందని టిడిపి నాయకులు సతీష్‌కుమార్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక అంబేద్కర్ కాలనీలో టిడిపి యూత్, మహిళలు చంద్రబాబును విడుదల చేయాలని సిబిఎన్ అక్షరాలతో దీపాలు వెలిగించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కక్ష్యసాధింపే లక్ష్యంగా అక్రమ కేసులతో ప్రశ్నించే గొంతులను అణచివేశారన్నారు. చంద్రబాబు పాలనలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ప్రారంభిస్తే జగన్ అధికారంలోకి వచ్చి స్కిల్ డెవలప్‌మెంట్‌ను కిల్ చేసేవిధంగా వ్యవహరిస్తున్నారన్నారు. 2024లో ముఖ్యమంత్రి జగన్‌కు రాష్ట్ర ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు రంగవేణి, వరాలమ్మ, లక్ష్మి, మహానందమ్మ, మహాలక్ష్మి, సుస్మిత, తెలుగు యువత నాయకులు మహేష్, సంజయ్, సాగర్, రామాంజి, లోకేష్, మనోహర్, హరి తదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యానికి పెద్దపీట వేసిన ఘనత జగనన్నదే

– వార్డుల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**ఆదోనిటౌన్, అక్టోబర్13, ప్రభాతవార్త ;** గత ప్రభుత్వం విద్య, వైద్యరంగాన్ని నామరూపాఉ లేకుండా కనుమరగయ్యే పరిస్థితిని తీసుకురాగా, జగనన్న ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేయడం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ బోయ శాంత, ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు, యువనేత జయమనోజ్‌రెడ్డి పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని హనుమాన్‌నగర్‌ను సందర్శించారు. 350 గడపలను సందర్శించి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏదేని సమస్య ఉనాన తమదృష్టికి తీసుకొస్తే ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెబుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరిస్తూ వారు ముందుకు వెళ్లారు. వార్డుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఒక్కొక్క సచివాలయానికి రూ.20 లక్షలు మేర మంజూరు చేస్తుందని వివరించారు. అమ్మ ఒడి, విద్యాకానుక, వసతిదీవెన, నాడు-నేడు పథకం కింద్పరరభుత్వ ఆస్పత్రుల సుందరీకరణ, స్కూళ్లు, చేనేతలకు, ఆటో కార్మికులు, రజకులకు, నాయిబ్రాహ్మణులకు అండగా నిలుస్తోందన్నారు. రైతులకు జగనన్న సురక్ష భరోసా ఇస్తోందన్నారు. వచ్చే జనవరి 1వ తేదీ నుంచి పింఛన్‌దారులకు న్యూ ఇయర్ కానుకగా రూ.3 వేలు పింఛన్ అందించడం జరుగుతుందన్నారు. 2024లో జగనన్నకు ఓటువేసి గెలిపిస్తే మరిన్ని పథకాలు ప్రజలకు అందుతాయన్నారు. జగనన్నను సీఎంను చేసే దిశగా అందరం ముందుకెళ్దామని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వానికి జగనన్న ప్రభ్వానికి ఉన్న తేడాను గుర్తించి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనువందకు వందశాతం నెరవేర్చి అదనంగా మరిన్ని వాగ్దానాలను చేస్తూ పరిష్కరించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పట్టణాధ్యక్షుడు దేవా, అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, ఏఈ కృపాకర్, డీఈ నాగభూషణంరెడ్డి, లింగాయతీ కార్పొరేషన్ డైరెక్టర్ మంజుల, మహిళా నాయకురాళ్లు శ్రీలక్ష్మి, శ్రీదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు, భాస్కర్, మహ్మద్‌స్వామి, చిన్నరామకృష్ణ, కౌన్సిలర్ ఎరుకల లక్ష్మి, సురేష్, ఈరన్న, అంజి, ఫయాజ్, సూరి, సునీల్, లోకేష్, శంకర్, రమేష్, వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## 15 నుంచి దసరా శరన్నవ రాత్రుల ఉత్సవాలు ప్రారంభం

**కోడుమూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ఈ నెల 15వ తేది నుంచి 23 వరకు నిర్వహించే దసరా దేవి శరన్నవ రాత్రుల ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయి. పట్టణంలో పలుచోట్ల వెలసిన అమ్మవార్ల దేవాలయాలల్లో నవరాత్రుల ఉత్సవాలను ఈ ఏడాది కూడా వైభవంగా నిర్వహించేందుకు ఆయా దేవాలయాల కమిటి నిర్వాహకులు ఉత్సవ ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. స్థానిక హంద్రీ నది ఒడ్డున వెలసిన శ్రీ వల్లెలాంబ దేవి ఆలయంలో నవరాత్రుల ఉత్సవాలపై శుక్రవారం ఆలయ కమిటి వారు ప్రత్యేక సమావేశంను నిర్వహించి ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. అదే విధంగా స్థానిక శ్రీ వాసవీ కన్యాకా పరమేశ్వరీ దేవాలయం, శ్రీరాములమ్మ దేవాలయం, శ్రీరాముల దేవాలయంలో వెలసిన భ్రమరాంభిక సన్నిధిలో, శ్రీతుల్జాభవాని దేవాలయాలలో దేవి నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఆయా దేవాలయాలను కమిటి సభ్యులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రతి రోజు జరిగే ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి కృపకు పాతృలవ్వాలని భక్త కమిటి సభ్యులు కోరుతున్నారు.

## ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చూపవద్దు

**చాగలమర్రి, అక్టోబర్13, ప్రభాతవార్త:** ప్రజలు అశ్రద్ధ చూపవద్దని తగు జాగ్రత్తలు పాటించాలని సర్పంచ్ మాధవి, ఎంపిటిసి రాజేశ్వరిలు సూచించారు. మండలంలోని చింతలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైసీపీ నాయకుడు లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. తహసీల్దార్ సుభద్రమ్మ, ఎంపిడివో మహబూబ్ దౌలా, ఈవోఆర్డీ సుదర్శన్‌రావులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వైద్యులు రాజ్యలక్ష్మి, ఈఎన్‌టీ చంద్రశేఖర్‌రెడ్డి, కంటివైద్య సహాయకురాలు సౌజన్య, స్థానిక వైద్యాధికారులు అంజలి, శివమోహన్‌లు పలు రకాల పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే ఐసీడీఎస్ ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్ రషీదాబేగం ఆధ్వర్యంలో నిర్వహించి పౌష్టికాహార స్టాల్‌ను అధికారులు, నాయకులు పరిశీలించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ జిల్లా అధ్యక్షులు షేక్ బాబులాల్, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గణేష్‌రెడ్డి, వైసీపీ నాయకులు గణపతిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, సుబ్రహ్మణ్యం, వేణుగోపాల్, సీహెచ్‌వో రమణమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, ఎంఈవో న్యామతుల్లా, పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఎంపిహెచ్‌వో వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు రామలింగారెడ్డి, సీతారాముడు, వైద్య, ఆరోగ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూళ్లకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ

**కర్నూలు రూరల్, అక్టోబరు 13, ప్రభాతవార్త**

కర్నూలు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం మండల ఎంపిపి డి వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన ఎంపిడిఓ ఆజాంఖాన్, మండల ఎంఈఓ హనుమంతరావుల ఆద్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం నుంచి వచ్చిన కిట్లను శుక్రవారం మండల ప్రజా పరిషత్ భవనంలో గ్రామ ఎంపిటిసిల సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలను మార్చి వేసే నాడు-నేడు పథకంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా స్పోర్ట్స్ కిట్లను అందచేయడం హర్షించదగ్గ విషయమన్నారు. పేదప్రజలు ఉన్నతంగా ఎదగాలన్న జగనన్న ఆశయం మనకు కనబడుతుందన్నారు. కావున ప్రభుత్వం ఇచ్చిన స్పోర్ట్స్ కిట్లను హెచ్ఎంలు జాగ్రత్తగా సంరక్షించి క్రీడల్లో ప్రతిభ చూపే విద్యార్థులకు వీటిని అందచేసి మరింత ఉన్నతంగా స్పోర్ట్స్‌లో శిక్షణ ఇప్పించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన భాద్యత వ్యాయామ ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల ప్రధాన ఉపాధ్యాయులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొనా న్నరు.

## సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ

**అవుకు, అక్టోబర్13, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో గల రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి సబ్సిడీ శనగ మరియు స్ప్రింకర్ల పైపులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఉప్పలపాడు గ్రామం నందు 140క్వింటాళ్ల శనగ విత్తనాలు 120 మంది రైతులకు సబ్సిడీలో తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. స్ప్రింకర్ల పైపులు 40శాతం రాయితీతో ఉప్పలపాడు గ్రామంలోని 30 మంది రైతులు నమోదు చేసుకోగా 30 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అబ్దుల్ హక్, గ్రామ వ్యవసాయ సహాయకులు జయకృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

## మిడుతూరులో ఎన్ఆర్ఈజీఎస్ సామాజిక తనిఖీ



**మిడుతూరు, అక్టోబర్13, ప్రభాతవార్త ;** మిడుతూరు మండల అభివృద్ధి కార్యాలయంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి సంబంధించి సామాజిక తనిఖీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మండలంలో గత పది రోజుల్లో అధికారులు తనిఖీలు చేసి గ్రామసభలు నిర్వహించి సంబంధిత నివేదికల వివరాలను శుక్రవారం అధికారుల సమక్షంలో విచారణ చేశారు. ఈ సోషల్ ఆడిట్‌లో రికవరీ కింద రూ.28,803, జరిమానా కింద రూ.18,600 రికవరీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడీలు బాలాజీనాయక్, బేగం, ఎంపీడీఓ జీఎంఎస్‌రెడ్డి, ఎస్ఆర్‌పీ కన్నారెడ్డి, ఏఈ ప్రసాద్‌రెడ్డి, క్వా సిటీ గంగాధర, ఏపీఓ జయంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా ఆంధ్రప్రదేశ్‌కు సంజీవని

**ఆదోని రూరల్, అక్టోబరు 13, ప్రభాతవార్త**

ప్రత్యేకహోదా ఆంధ్రప్రదేశ్‌కు సంజీవనిలాంటిదని ఆంధ్రప్రదేశ్ ప్రజా ఆత్మగౌరవ వేదిక రాష్ట్ర అధ్యక్షులు భీమారెడ్డి, వేమారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కృష్ణ, జిల్లా కార్యదర్శి నరసప్పలు అన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రజా ఆత్మగౌరవ వేదిక ఆద్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కళాశాలలో ప్రత్యేకహోదా అంశంపై మాట్లాడారు. రాష్టానికి ప్రత్యేక హోదా వస్తే విద్య, ఉపాధి, వైద్యం అన్నీ కూడా అందుబాటులోకి వస్తాయన్నారు. నిధులు, నియామకాలు కూడా సమపాలలో జరుగుతాయని నీటి వాటా కూడా సక్రమంగా జరుగుతుందన్నారు. కంపెనీలు, ఫ్యాక్టరీలు వస్తాయన్నారు. ప్రత్యేకహోదా ఉద్యమంలో విద్యార్థులు ముందుండాలన్నారు. ఇప్పటివరకు జరిగిన ఉద్యమాలు అన్నీకూడా విద్యార్థుల నుండి మొదలైనవేనని దీనిని విద్యార్థులు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం అధ్యక్షులు ఉదయ్ కుమార్, కార్యదర్శి శేఖర్, సహాయ కార్యదర్శి పరమేష్, ఉపాధ్యక్షులు ప్రదీప్, రాజేష్, పవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక ఫాతేహాలు

**చాగలమర్రి, అక్టోబర్13, ప్రభాతవార్త:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా బయటకురావాలని రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎం.ఎస్. అన్సర్ బాషా ఆధ్వర్యంలో శు క్రవారం టీడీపీ ముస్లిం నాయకులు ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకో జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబు నాయుడిని ఎన్ని ఇబ్బందులు పెట్టినా చివరకు న్యాయమే గెలుస్తుందన్నారు. చంద్రబాబుకు అనారోగ్యం అన్న వార్తతో ఆందోళన చెంది శుక్రవారం మసీదుల్లో ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బషీర్, నాగూర్, అక్బర్ బాషా, షమి ఉద్దీన్, గఫార్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే జగనన్న ధ్యేయం

– వైఎస్సార్సీపీ ఆదోని పట్టణ కన్వీనర్ వెల్లాల మధుసూదనశర్మ



**ఆదోనిటౌన్, అక్టోబర్13, ప్రభాతవార్త ;** ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే జగనన్న ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ బోయ శాంత, వైఎస్సార్సీపీ ఆదోని పట్టణ కన్వీనర్ వెల్లాల మధుసూదనశర్మ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆదోని పట్టణంలోని 25, 26, 27, 28, 29 వార్డుల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య చికిత్సలు తీసుకున్నారు. వైద్యులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజల ఇంటి ముంగిటకే వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజా ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వై. బాలాజీ, పి. శాంతి, కె.ఎం. నాగరత్నమ్మ, సైదాన్‌బి, ఎంఎల్ఓ అమిత్ తదితరులు పాల్గొన్నారు.

## 50 శాతం సబ్సిడితో ఎరువులు ఇవ్వాలి



**నందికొట్కూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** రైతుల కు రైతు భరోస కేంద్రాలలో 50 శాతం సబ్సి డితో పురుగుమందులు, ఎరువులు ఇవ్వాలని సభ్యులు తెలిపారు. శుక్రవారం ఆత్మభవనంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు, ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం.పి.పి. మురళీకృష్ణారెడ్డి పలువురు సభ్యులు మాట్లాడుతు 50శాతం సబ్సిడితో జింక్,జిప్సం,మరియు బోరాన్‌ను ఇవ్వాలని, టార్పాలిన్లు,స్ప్రేర్లు, ట్రాక్టర్లు, పనిముట్లు వ్యక్తిగత రైతులకు ఇవ్వాలని, తక్కువ వర్షపాతం ఉన్నందున పంట నష్టపరిహారానికి అధికారులు నివేదికలు పంపాలి, వాటర్ క్యారింగ్ పైపులు సబ్సిడితో ఇవ్వాలని పలు అంశాలను సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ విజయ్‌కుమార్, ఏఓ షేక్‌శావలి, పశుసంవర్ధశాఖ అధికారులు, జడ్పీఎస్‌ఎఫ్ స్టాఫ్, ఆర్.బి.కే. సిబ్బంది పాల్గొన్నారు.

## బన్ని ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**హోలహర్వి, అక్టోబరు 13, ప్రభాతవార్త :** దేవరగట్టు బన్ని ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తహశీల్దార్ మల్లికార్జున,ఎస్ఐ నాగేంద్రలు అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో దేవరగట్టు బన్నిఉత్సవాలపై ఆయా గ్రామాల విఆర్ఓలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలమల్లేశ్వర స్వామి దేవరగట్టు బన్ని ఉత్సవాలకు భక్తులు రింగు కర్రలను తీసుకుని వెళ్లకూడదని సూచించారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకుని స్వామి వారికి మొక్కుబడులు తీర్చుకోవాలని కోరారు. అంతేకాకుండ ఉత్సవాల్లో ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కర్ణాటక మద్యం,నాటుసారా విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్ఐ రామారావు,ఆయా గ్రామాల విఆర్ఓలు తిప్పన్న, రాఘవేంద్ర స్వామి,రమేష్,లింగన్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును అరెస్టు జగన్(తుగ్లక్)రెడ్డి తన గొయ్యిని తానే తవ్వుకున్నాడు



**దేవనకొండ, అక్టోబరు 13, ప్రభాతవార్త :** అక్రమ కేసుల్లో చంద్రబాబునా యుడును అరెస్టు చేసి జగన్(తుగ్లక్)రెడ్డి తన గొయ్యిని తానే తవ్వుకు న్నాడని టిడిపి మండల కన్వీనర్ విజయభాస్క ర్‌గౌడ్ అభిప్రాయపడ్డారు. అరెస్టుకు నిరసనగా ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆదే శాల మేరకు టిడిపి మండల కన్వీనర్ విజయభా స్కర్‌గౌడ్ ఆద్వర్యంలో సంఘీభావ పాదయాత్రలో భాగంగా శుక్రవారం మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు స్థానిక పార్టీ కార్యాలయం నుండి గద్దెరాళ్ల మారెమ్మ అవ్వ గుడి వరకు దాదాపు 4కి.మీలు పాదయాత్ర చేపట్టారు. మార్గమద్యంలో దేవనకొండ చెరువులో జలదీక్ష కూడ నిర్వహించారు. పాదయాత్ర అనంతరం చంద్రబాబునాయుడుకు ఆయురారోగ్యాలు కలగాలని మారెమ్మ అవ్వకు 51టెంకాయలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబునాయుడుపై అక్రమంగా కేసులు పెట్టి జైలులో ఉంచి సైకో జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నాడన్నారు. కేసుకు సంబంధించిన ఆధారాలు కోర్టుకు సమర్పించలేక ప్రభుత్వ అద్వకేట్లు ఆపసోపాలు పడుతున్నారని విమర్శించారు. బడిగింజల రంగన్న,ఉచ్చీరప్ప,మల్లయ్య,సర్పంచ్‌లు భాస్కర్, చెన్నమనాయుడు,నాగరాజు గౌడ్,హనుమంతు,చిన్న రామప్ప,బాలకృష్ణ,ఎంపిటిసి తిమ్మప్ప,మాజీ సర్పంచ్‌లు మల్లికార్జునగౌడ్,సుం కన్న,మాజీ ఎంపిటిసి వెంకటేష్,వెంకటస్వామి గౌడ్,రమణ రెడ్డి,బండ్లయ్య,తిమ్మప్ప,చిన్న రాముడు, యూనిట్ ఇంచార్జ్‌లు రాజశేఖర్ గౌడ్,లతీఫ్,రాజగోపాల్‌గౌడ్,టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు పెద్దయ్య, బాల రంగడు,తెదేపా నాయకులు రాజాసాహెబ్,ఐటిడిపి నాయకులు రామాంజనేయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా కడతట్ల బాబురావు



**మంత్రాలయం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా మంత్రాల యం నియోజకవర్గ ఇంచార్జ్ కడతట్ల బాబురావు నియమితులయ్యారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నూతన జిల్లా అధ్యక్షులను శుక్రవారం ప్రకటించింది.రాష్ట్రంలోని 26 జిల్లా అధ్యక్షులను కాంగ్రెస్ పార్టీ ప్రకటించగా ఇందులో కర్నూలు జిల్లా అధ్యక్షులుగా బాబురావును ఎన్నుకున్నారు.కాంగ్రెస్ పార్టీకి బాబురావు చేసిన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పజెప్పినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.ఈ సందర్బంగా బాబురావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ,రాహుల్ గాంధీ,ప్రియాంకాగాంధీ,ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జునఖర్గే,సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,మాజీ ఎంపి కెవిపి రామచంద్రరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలికి ప్రత్యేక కృతజ్ఞతులు తెలియజేశారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు,పార్టీ సిద్దాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టీ విజయానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.

## పాలమర్రి ఎంపిపిఎస్ పాఠశాలను వార్షిక తనిఖీ చేసిన మండల విద్యాశాఖాధికారి సుభాన్



**పగిడ్యాల, అక్టోబరు 13, ప్రభాతవార్త :** పగిడ్యాల గ్రామపంచాయతీ పరిధిలోని పాలమర్రి ఎంపిపిఎస్ పాఠశాలను మండల విద్యాశాఖాధి కారులు -1,2 పి.సుభాన్, మురళీమోహన్‌రెడ్డి శుక్రవారం వార్షిక తనిఖీ చేశారు. అన్ని రికా ర్డులను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను నిశితంగా పరిశీలించి తగిన సూచనలు చేశారు. మధ్యాహ్నభోజన పథకం, బాతురూములను, విద్యార్థులను ప్రశ్నలువేసి వారి ప్రతిభపై ఆరాతీశారు. టీచర్లకు డెమో నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గ్రేష్‌వినీల, ఉపాధ్యాయులు జంగిల్‌భాష, చిన్నముర్తుజావలి, సిఆర్‌ఎంటీ మధునాయుడు, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు 9 మంది ఎంపిక



**మంత్రాలయం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన జిల్లాస్థాయి క్రీడాపోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నీ.విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం హంపయ్య శుక్రవారం విలుకరులకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9,10,11,12వ తారీఖుల్లో జిల్లాకేంద్రమైన కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో జరిగిన స్కూల్‌గేమ్స్ క్రీడాపోటీల్లో అండర్ 14-17 ఫుట్‌బాల్,వాలీబాల్‌కు రాజు,ప్రేమ్‌కుమార్,అండర్-14లో రామానాయుడు,రాధమ్మ 17లో భార్గవి సెపక్‌తాక్రా అండర్-14,17లో రాజశేఖర్,రామ్‌చరణ్,కబడ్డీ అండర్-14 అక్షయ్,టెన్నికాయిట్‌లో వైష్ణవి తదితరులు క్రీడాపోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి పాఠశాలకు మంచిపేరు ప్రఖ్యాతులు తెచ్చారన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైన విద్యార్థులను ఉపాధ్యాయులు,సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విఠోబారావు,చంద్ర,రామన్న,వీరేష్‌రావు,నాగభూషణం,ఉమ,సుబ్బాని, సుభాషిణి,ప్రసన్న,పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలి



**పెద్దకడబూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** మండలంలో నెలకొన్న ఉపాధ్యాయ సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రతి ఉపాధ్యాయుడికి ఒకటో తేదీనే జీతం అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్టియు స్టేట్ కౌన్సిల్ మెంబర్ రామాంజి నేయులు,మండల అధ్యక్ష,కార్యదర్శులు తులసీరాం,రాజశేఖ ర్‌లు కోరారు.శుక్రవారం ఉపాధ్యాయ సమస్యలపై మండల విద్యాధికారి సువర్ణ సునియంను కలిసి వినతిపత్రం అందజే శారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని చాలా గ్రామాల్లో ఉపాధ్యాయులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని,ఉపాధ్యాయులకు రావలసిన జీతాలు కూడా ప్రతినెల ఆలస్యంగా వస్తున్నాయని పెండింగ్‌లో ఉన్న మెడికల్,అరియర్స్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ సర్టిఫికెట్ల సూత్రధారి నవభారత్ స్కూల్‌ను గుర్తింపు రద్దుచేసి సీజ్ చేయాలి



**నంద్యాల టెక్కె, అక్టోబరు 13, ప్రభాతవార్త:** నంద్యాల్లో పదవ తరగతి ఇంటర్ నకిలీ సర్టిఫికెట్లు సృష్టించడంలో కీలకపాత్ర పోషించిన నవభారత్ పాఠశాల గుర్తింపు రద్దుచేసి సీజ్ చేయాలని ఎఐఎస్‌ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్ తెలిపారు. నకిలీ సర్టిఫికెట్లను విద్యార్థులను మోసం చేశారన్నారు, ప్రభుత్వ అనుమతులు లేని ఓరియంటల్, ఒకేషనల్, సెకండరీ స్కూల్ బోర్డు ద్వారా 10, ఇంటర్ నకిలీ సర్టిఫికెట్లను సృష్టించిన వీరిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నంద్యాల మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో బాధిత విద్యార్థులు ఫిర్యాదు చేసినప్పటికి పోలీసులు గుట్టుచప్పుడు కాకుండా రహస్యంగా ఉంచారని ఆరోపించారు. మోసపోయిన విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈవిషయంపై జిల్లా కలెక్టరుకు, డిఇఓకు, రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని న్యాయం జరిగేంతవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. నంద్యాల పట్టణంలో 800 మంది విద్యార్థులు మోసపోయారని వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్యసురక్ష పేదల పాలిట వరం



**నంద్యాల, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్ర మం ఎంతో ప్రజాధరణ పొందిందని మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ విజయశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల మండలం కానాల గ్రామంలో ఎంపిడిఓ సుగుణశ్రీ, ఇఓఆర్డీ మహీధర్‌రెడ్డిల అధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు నారాయణరెడ్డి, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం కన్నా ఏది ముఖ్యం కాదని నమ్మిన మనసున్న మనిషి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తు ఇంటివద్దకే వెళ్లి వైద్యపరీక్షలు నిర్వహించి ప్రత్యేక క్యాంపుల ద్వారా వైద్యసేవలు అందిస్తు వారికి ఉచిత మందులను పంపిణి చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. వైద్యశిబిరంలో పరీక్షించిన రోగులకు ఉచితంగా ఈసిజి, యూరిన్, హిమోగ్లోబిన్, షుగర్, తదితర వైద్యపరీక్షలను నిర్వహించారు. 110 రకాల మందులను అవసరమైన వారికి అందజేశారు. కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి అద్దాలను ఇచ్చారు. గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేశారు.

## సీనియర్ రెసిడెంట్ పోస్టులకు వాకిన్ఇన్ రిక్రూట్‌మెంట్

**కర్నూలు అర్బన్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యూకేషన్ విజయవాడ వారు ఉత్తర్వుల మేరకు కర్నూలు వైద్యకళాశాల యందు ఖాళీగా ఉన్న 6 సీనియర్ రెసిడెంట్ పోస్టులను భర్తీ చేయడానికి అనుమతి ఇచ్చి ఉన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఎండి పిడియాట్రిక్స్ పూర్తిచేసిన వారు ఇందుకు అర్హులు. కర్నూలు వైద్యకళాశాలలోని ఆరు సీనియర్ రెసిడెంట పోస్టులను ఒక సంవత్సరం పాటు నియమించబడును. ఇందుకు నెలవేతనం రూ.70 వేలు రెమ్యునరేషన్ ఇవ్వబడును. 17-10-2023 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వాక్‌ఇన్ రిక్రూట్‌మెంట్ పద్దతిలో భర్తీచేయబడును. అసక్తిగల అభ్యర్థులు, ఇంటర్వూలకు హాజరుకావాల్సిందిగా కోరడమైంది. మరిన్ని వివరాల కొరుకు మా వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యు కర్నూలు మెడికల్ కళాశాల.ఏసి.ఇన్ వీక్షించగలరు

## జగనన్న సురక్షతో పేద ప్రజల ఆరోగ్యం సుభిక్షం

-ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి



**బండిఆత్మకూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో పేద ప్రజల ఆరోగ్యం సుభిక్షమని మండల అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని శింగవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిడిఓ వాసుదేవగుప్తా, తహశీల్దార్ రవికుమార్, సింగిల్‌విండో చైర్మన్ బూర శివలింగం, వైసీపీ నాయకులు సుబ్బయ్య, ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి ఈకార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యాధికారి డా.కిరణ్‌కుమార్ 513 మంది రోగులకు బిపీ, షుగర్, ఈసిజి, వివిధ రకాల పరీక్షలు చేసి మందులు పంపిణి చేసినట్లు తెలిపారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి చిరుధాన్యాలపై బాలాంమృతం వంటలపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారులు భావన, దినేష్, వైసీపీ నాయకులు బురుగయ్య,పంచాయితీ సెక్రెటరీ సుజాత, వైద్యసిబ్బంది ఆశాలు, అంగన్‌వాడీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తాం



**నంద్యాల హాస్పటల్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ఐదు దశాబ్దాలుగా విద్యార్థి సమస్యలపై రాజీలేని పోరాటం సాగిస్తున్న విప్లవ విద్యార్థి సంఘం పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎస్‌ఎండి రఫీ అధ్వర్యంలో పట్టణంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ఆరోపించారు. ఎబివిపి పార్టీకి మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడిన కామ్రేడ్ జార్జిరెడ్డి నాయకత్వాన్ని ఆదర్శంగా తీసుకొని పోరాటం కొనసాగిస్తామన్నారు. నేడు దేశంలో మోధీ ప్రభుత్వం బరి తెగించి విద్యారంగాన్ని కాషాయకరించడానికి సనాతన ధర్మాలను బోధించడానికి మనువాద భావాజాలాన్ని విద్యార్థుల మెదడులోకి ఎక్కించడానికి పూనుకుంటుందని ఆరోపించారు. జగన్ ప్రభుత్వం కూడ ప్రధాని మోడీకి గూడుబసవన్నల తల ఊపడం తప్పా చేసింది ఏమిలేదని ఆరోపించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు బాలాజీ, షాహిద్, వినోద్, రవితేజ, రంగస్వామి, రామన్న, సతీష్, వినయ్, హరి, కిరణ్,నాయక్, సాయి, ఇర్ఫాన్, శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ బీమా...పేద ప్రజలకు ధీమా



**పెద్దకడబూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ బీమా పేద ప్రజలకు అండగా నిలుస్తుందని గ్రామ సర్పంచ్ రామాంజినేయులు అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో మాల కాలనీలో నివసిస్తున్న శంకరమ్మ అనే మహిళ మృతి చెందడంతో తక్షణ సహాయంగా వైఎస్ఆర్ బీమా కింద రూ.10,000 నగదు అందజేశారు.మిగిలిన మొత్తం కూడా త్వరలోనే నామినీ అకౌంట్‌కు జమచేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది సంధ్యారాణి,వాలంటీర్లు పాల్గొన్నారు.

## జనం మధ్యకు టిడిపి..

- 21వ వార్డులో ఇంటింటా ప్రచారం



**ఎమ్మిగనూరు క్రైం , అక్టోబర్ 13 ప్రభాతవార్త:** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసిస్తూ టిడిపి శ్రేణులు నెల రోజులుగా ఆందోళన కొనసాగిస్తున్నాయి. రిలే దీక్షలు, ఆమరణ దీక్షలు, నిరసనలతో హోరెత్తిస్తున్నాయి. వ్యవస్థలను అధీనంలో పెట్టుకొని చంద్రబాబును నెల రోజులకు పైగా జైల్లో నిర్బంధించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో వైసిపి ప్రభుత్వం, సిఎం జగన్ తీరును జనంలోకి తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాబుతో నేను అనే నినాదంతో ప్రజల మధ్యకు వెళుతున్నారు. వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన, సీఎం జగన్ నియంతృత్వ పోకడలు, చంద్రబాబు అక్రమ అరెస్టు తదితర అంశాలతో కరపత్రాలను పంపిణి చేస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కాలన్నా, పరిశ్రమలు ఏర్పాటు కావాలన్నా, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కావాలన్నా వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేయాలని కోరుతున్నారు. ఓటుతో సిఎం జగన్‌కు బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. ఎమ్మిగనూరు పట్టణంలోని 21వ వార్డులో టిడిపి కౌన్సిలర్ దయాసాగర్ ఇంటింటా ప్రచారం చేపట్టారు. బాబుతో నేను కరపత్రాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు హుస్సేన్ పీరా పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ప్రభుత్వం పాఠశాల విద్యార్థులు



**కోవెలకుంట్ల, అక్టోబరు 13, ప్రభాతవార్త :** అండర్ 14,17 విభాగబులో జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి కోవెలకుంట్ల ప్రభుత్వం పాఠశాల విద్యార్థులు ఎంపికైనారని ప్రదానోపా ధ్యాయులు రాజయ్య చెప్పారు. శుక్రవారము అయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 12వ తేదిన కర్నూలు జరిగిన ఎస్జిఎఫ్(యస్‌జియఫ్) టెన్నికాయిట్ పోటీల్లో జిల్లా స్థాయిలో విజయం సాధించి కోవెలకుంట్ల ప్రభుత్వం పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనారని అయన చెప్పారు.ఇందులో బాగంగా అండర్ 14విభాగములో 8వ తరగతి చదువుతున్న యస్‌పి అబ్దుల్ రహిమాన్ ,అలాగే విద్యార్థి స్టాండ్బైగా చిరంజీవిసెంషిర్ మరియు అండర్ 17విభాగములో 10వ తరగతి చదువుతున్న సురేంద్రబాబు మరియు దినేష్‌లు రాష్ట్ర స్థాయికి ఎన్నికైనారని చెప్పారు.స్టాండ్‌బైగా ప్రబాస్ ఎంపికైనాడని చెప్పారు. ఈకార్యక్రమంలో పాఠశాల పిఈటివెంకటేశ్వరరెడ్డి సుగుణ, జహీరాబీ శివశంఖరరెడ్డి, ఏ నాగేషుడు,శ్రీపతి పాల్గొన్నారు.

## బాబు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక ఫాతేహాలు



**చాగలమర్రి, అక్టోబర్13, ప్రభాతవార్త:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు,మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా బయ టకురావాలని రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎం.ఎస్.అన్సర్ బాషా ఆధ్వర్యంలో శుక్రవారం టీడీపీ ముస్లిం నాయకులు ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సైకో జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబు నాయుడిని ఎన్ని ఇబ్బందులు పెట్టినా చివరకు న్యాయమే గెలుస్తుందన్నారు.చంద్రబాబుకు అనారోగ్యం అన్న వార్తతో ఆందోళన చెంది శుక్రవారం మసీదుల్లో ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించామని తెలిపారు. టీడీపీ నాయకులు బషీర్,నాగూర్,అక్బర్ బాషా,షమి ఉద్దీన్,గఫార్,అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ



**అవుకు, అక్టోబర్13, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో గల రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి సబ్సిడీ శనగ మరియు స్ప్రింకర్ల పైపులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఉప్పలపాడు గ్రామం నందు 140క్వింటాళ్ల శనగ విత్తనాలు 120 మంది రైతులకు సబ్సిడీలో తీసుకోవడం జరిగిందని తెలియజేశారు.స్ప్రింకర్ల పైపులు 40శాతం రాయితీతో ఉప్పలపాడు గ్రామంలోని 30 మంది రైతులు నమోదు చేసుకోగా 30 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అబ్దుల్ హక్,గ్రామ వ్యవసాయ సహాయకులు జయకృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

## 15 నుంచి దసరా శరన్నవ రాత్రుల ఉత్సవాలు ప్రారంభం



**కోడుమూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ఈ నెల 15వ తేది నుంచి 23 వరకు నిర్వహించే దసరా దేవి శరన్నవ రాత్రుల ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయి. పట్టణంలో పలుచోట్ల వెలసిన అమ్మవార్ల దేవాలయాలల్లో నవరాత్రుల ఉత్సవాలను ఈ ఏడాది కూడా వైభవంగా నిర్వహించేందుకు ఆయా దేవాలయాల కమిటి నిర్వాహకులు ఉత్సవ ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. స్థానిక హంద్రీ నది ఒడ్డున వెలసిన శ్రీ వల్లెలాంబ దేవి ఆలయంలో నవరాత్రుల ఉత్సవాలపై శుక్రవారం ఆలయ కమిటి వారు ప్రత్యేక సమావేశంను నిర్వహించి ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. అదే విధంగా స్థానిక శ్రీ వాసవీ కన్యాకా పరమేశ్వరీ దేవాలయం,శ్రీరాములమ్మ దేవాలయం,శ్రీరాముల దేవాలయంలో వెలసిన భ్రమరాంభిక సన్నిధిలో, శ్రీతుల్జాభవాని దేవాలయాలలో దేవి నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సర్వం సిద్దం చేస్తున్నారు. ఇప్పటికే ఆయా దేవాలయాలను కమిటి సభ్యులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రతి రోజు జరిగే ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి కృపకు పాతృలవ్వాలని భక్త కమిటి సభ్యులు కోరుతున్నారు.

## ప్రత్యేక హోదా ఆంధ్రప్రదేశ్‌కు సంజీవని



**ఆదోని రూరల్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** ప్రత్యేకహోదా ఆంధ్రప్రదేశ్‌కు సంజీవనిలాంటిదని ఆంధ్రప్రదేశ్ ప్రజా ఆత్మగౌరవ వేదిక రాష్ట్ర అధ్యక్షులు భీమారెడ్డి,వేమారెడ్డి,రాష్ట్ర కార్యదర్శి కృష్ణ, జిల్లా కార్యదర్శి నరసప్పలు అన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రజా ఆత్మగౌరవ వేదిక ఆద్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కళాశాలలో ప్రత్యేకహోదా అంశంపై మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే విద్య,ఉపాధి,వైద్యం అన్నీ కూడా అందుబాటులోకి వస్తాయన్నారు. నిధులు,నియామకాలు కూడా సమపాలలో జరుగుతాయని నీటి వాటా కూడా సక్రమంగా జరుగుతుందన్నారు. కంపెనీలు,ఫ్యాక్టరీలు వస్తాయన్నారు. ప్రత్యేకహోదా ఉద్యమంలో విద్యార్థులు ముందుండాలన్నారు. ఇప్పటివరకు జరిగిన ఉద్యమాలు అన్నీకూడా విద్యార్థుల నుండి మొదలైనవేనని దీనిని విద్యార్థులు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం అధ్యక్షులు ఉదయ్ కుమార్,కార్యదర్శి శేఖర్,సహాయ కార్యదర్శి పరమేష్,ఉపాధ్యక్షులు ప్రదీప్,రాజేష్, పవన్,విద్యార్థులు పాల్గొన్నారు.

## మిడుతూరులో ఎన్ఆర్ఈజీఎస్ సామాజిక తనిఖీ



**మిడుతూరు, అక్టోబర్13, ప్రభాతవార్త ;** మిడుతూరు మండల అభివృద్ధి కార్యాలయంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి సంబంధించి సామాజిక తనిఖీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మండలంలో గత పది రోజుల్లో అధికారులు తనిఖీలు చేసి గ్రామసభలు నిర్వహించి సంబంధిత నివేదికల వివరాలను శుక్రవారం అధికారుల సమక్షంలో విచారణ చేశారు. ఈ సోషల్ ఆడిట్‌లో రికవరీ కింద రూ.28,803, జరిమానా కింద రూ.18,600 రికవరీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడీలు బాలాజీనాయక్, బేగం, ఎంపీడీఓ జీఎంఎస్‌రెడ్డి, ఎస్ఆర్‌పీ కన్నారెడ్డి, ఏఈ ప్రసాద్‌రెడ్డి, క్యూ సిటీ గంగాధర, ఏపీఓ జయంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూళ్లకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ



**కర్నూలు రూరల్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** కర్నూలు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం మండల ఎంపిపి డి వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన ఎంపిడిఓ ఆజాంఖాన్, మండల ఎంఈఓ హనుమంతరావుల ఆద్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం నుంచి వచ్చిన కిట్లను శుక్రవారం మండల ప్రజా పరిషత్ భవనంలో గ్రామ ఎంపిటిసిల సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలను మార్చి వేసే నాడు-నేడు పథకంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా స్పోర్ట్స్ కిట్లను అందచేయడం హర్షించదగ్గ విషయమన్నారు. పేదప్రజలు ఉన్నతంగా ఎదగాలన్న జగనన్న ఆశయం మనకు కనబడుతుందన్నారు. కావున ప్రభుత్వం ఇచ్చిన స్పోర్ట్స్ కిట్లను హెచ్‌ఎంలు జాగ్రత్తగా సంరక్షించి క్రీడల్లో ప్రతిభ చూపే విద్యార్థులకు వీటిని అందచేసి మరింత ఉన్నతంగా స్పోర్ట్స్‌లో శిక్షణ ఇప్పించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన భాద్యత వ్యాయామ ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల ప్రధాన ఉపాధ్యాయులు,ఎంపిటిసిలు తదితరులు పాల్గొనా న్నరు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో పేదప్రజలకు మెరుగైన వైద్యం



**ఆస్పరి, అక్టోబరు 13, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదప్రజలందరికి మెరుగైన వైద్యం తమ ఇంటి వద్దనే అందుతుందని డాక్టర్ రఘురాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బనవనూరు గ్రామంలో సర్పంచ్ పెద్దిరెడ్డి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందించేందుకే ప్రజల వద్దకే వైద్యులు వచ్చారని ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందచేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్య సమస్యలున్న వారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండ ఉచిత వైద్యం అందుతుందన్నారు. దాదాపు 250మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. డాక్టర్లు బాలకృష్ణారెడ్డి,గీతావాణి,కల్పనలు పాల్గొని వైద్యసేవలు అందించారన్నారు. రోగులకు రక్తపరీక్షలు తీసి షుగర్,బిపి,కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిఒక్కరు తమ ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు చికిత్స చేయించుకుని కాపాడుకోవాలన్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ హసన్,ఉప సర్పంచ్ వెంకటేష్,బాలయ్యశెట్టి,పంచాయతీ కార్యదర్శులు రామ్మూర్తి,సహారా బాను, సిహెచ్ఓ భాస్కర్,ఎంఎల్‌హెచ్‌పి మహాలక్ష్మి,విఆర్ఓ శేషమ్మ ఏఎన్ఎంలు,ఆశాలు,సచివాలయ సిబ్బంది,వాలంటరీలు, అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల అశ్రద్ద చూపవద్దు



**చాగలమర్రి, అక్టోబర్13, ప్రభాతవార్త:** ప్రజలు అశ్రద్ద చూపవద్దని తగు జాగ్రత్తలు పాటించాలని సర్పంచ్ మాధవి,ఎంపిటిసి రాజేశ్వరిలు సూచించారు.మండలంలోని చింతలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైసీపీ నాయకుడు లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.తహసీల్దార్ సుభద్రమ్మ,ఎంపిడివో మహబూబ్ దౌలా,ఈవోఆర్డీ సుదర్శన్‌రావులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వైద్యులు రాజ్యలక్ష్మి,ఈఎన్‌టీ చంద్రశేఖర్‌రెడ్డి,కంటివైద్య సహాయకురాలు సౌజన్య,స్థానిక వైద్యాధికారులు అంజలి,శివమోహన్‌లు పలు రకాల పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జేసీఎస్ జిల్లా అధ్యక్షులు షేక్ బాబులాల్,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గణేష్‌రెడ్డి,వైసీపీ నాయకులు గణపతిరెడ్డి,వెంకటేశ్వరరెడ్డి,సుదర్శన్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, సుబ్రహ్మణ్యం,వేణుగోపాల్,సీహెచ్‌వో రమణమ్మ,హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ,ఎంఈవో న్యామతుల్లా,పంచాయతీ కార్యదర్శి స్వప్న,ఎంపిహెచ్‌వో వెంకటేశ్వర్లు,సూపర్‌వైజర్లు రామలింగారెడ్డి, సీతారాముడు,వైద్య,ఆరోగ్య,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరంతో అంగన్‌వాడి టీచర్ మృతి



**కాచాపురం(మంత్రాలయం), అక్టోబర్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాచాపురం గ్రామానికి చెందిన అంగన్‌వాడి టీచర్ లలిత(50) డెంగ్యూ జ్వరంతోమృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.వివరాల మేరకు గ్రామానికి చెందిన లలిత గ్రామంలోని ఒకటో నంబర్ అంగన్‌వాడి టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.గత నాలుగు రోజుల క్రితం డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ మెరుగైన వైద్యం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ అసుపత్రిలో ఉంచి చికిత్స అందిస్తున్నారు.అయితే ఆమె కోలుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అంగన్‌వాడి టీచర్ మృతి చెందడంతో ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి,సీతారామిరెడ్డి,యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డి,ఐసిడిఎస్ సిడిపిఓ నాగమణి,సూపర్ వైజర్‌లు నాగలక్ష్మి,భాగ్యలక్ష్మిబాయి తదితరులు మృతి చెందిన టీచర్ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల ఇంటి వద్దకే వైద్యం

**కర్నూలు రూరల్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** గ్రామాల్లో అనారోగ్యంతో భాదపడుతున్న వారికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వారి ఇంటి వద్దకే వైద్యసేవలు అందుతున్నాయని కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్, మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు డి వెంకటేశ్వరమ్మలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఉల్చాల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే సుధాకర్ అందరితో సమానంగా బిపి, షుగర్ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు వస్తే గ్రామంలో ఉన్న ప్రజలు గతంలో పట్టణాలకు వెళ్లేవారని పట్టణాల్లో వైద్యసేవలు పొందాలంటే ఆర్థికమైన భారము, రవాణా భారం తదితర సమస్యలు ఎదుర్కొనేవారన్నారు. కానీ మన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మారుమూల ప్రాంతానికి కూడా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టి అనారోగ్య సమస్యలతో భాదపడుతున్న వారిని వైద్యులు పరీక్షించి మందులు అందచేయడం జరుగుతుందన్నారు. ఏదైన దీర్ఘకాలిక అనారోగ్యం ఉంటే పట్టణాల్లోకి వెళ్లి ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వారికి కావాల్సిన శస్త్రచికిత్సలు లేదా వైద్య సదుపాయం అందచేయడం జరుగుతుందన్నారు. ఎంపిపి వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ ఉల్చాల గ్రామంలోని సచివాలయం-2 పరిధిలో రెండోసారి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. గ్రామస్తులకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గ్రామంలోని మహిళలు రక్తహీనత, బిపి, షుగర్‌తో భాదపడే వారి సంఖ్య అధికంగా ఉందని వీటన్నింటికీ పరిష్కారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో వైద్య చికిత్సలు చేయించుకుని వైద్యుల సలహాలు పాటించాలన్నారు. అనంతరం మహిళా స్త్రీ సంక్షేమ శాఖ వారి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి అక్కడే ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ చంటి బిడ్డలకు అంగన్‌వాడి కేంద్రాల నుంచి ఎటువంటి ఆహారం అందుతుందని, ముఖ్యంగా గర్భిణీస్త్రీలకు అందచేసే ఆహారాన్ని వారు పరిశీలించి ఆ భోజనాన్ని రుచి



చూశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల మాజీ ఉపాధ్యక్షులు డి వాసు, ఉల్చాల గ్రామ సర్పంచ్ విద్యాసాగర్, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, వైద్య సిబ్బంది, మహిళా స్త్రీ సంక్షేమ శాఖ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొనా న్నరు.

## ప్రశాంతంగా ముగిసిన ఉరుసు మహోత్సవాలు



**హొళగుంద, అక్టోబరు 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన హజరత్ షేక్షావలి, షాషావలి దర్గాల 361వ ఉరుసు మహోత్సవాలు శుక్రవారం జియారత్ కార్యక్రమంతో ప్రశాంతంగా ముగిసినట్లు దర్గా పీఠాధిపతి నూర్‌బాబా, ఈఓ అబ్దుల్ రహిమాన్, ఎల్లార్తి సర్పంచ్ కురువ చాముండేశ్వరిలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ షేక్షావలి, షాషావలి దర్గాల గంధం, ఉరుసు, జియారత్ కార్యక్రమాలు వైభవంగా జరిగాయన్నారు. జియారత్ సందర బ్బంగా షేక్షావలి, షాషావలి తాతలకు ప్రత్యేక ఫాతేహాల్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఉరుసు మహోత్సవాలను తిలకించేందుకు ఆంధ్రా నుండే కాకుండ తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారన్నారు. షేక్షావలి, షాషావలి తాత సమాధులను భక్తులు దర్శించుకుని తమ మొక్కుబడులు తీర్చుకున్నట్లు తెలిపారు. ఈ మహోత్సవంలో కర్రస్వాము విన్యాసం, ఇతర కార్యక్రమాలు భక్తులను అలరించాయన్నారు. ప్రతిఒక్కరు దైవమార్గాన్ని ఎంచుకుని సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. వక్ఫ్‌బోర్డు ఆదోని డివిజన్ ఆడిటర్ మహమ్మద్ అలీ భక్తులకు అన్నదానం నిర్వహించారు. భక్తులకు వక్ఫ్‌బోర్డు అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు, హొళగుంద ఎస్ఐ శ్రీనివాసులు ఆద్వర్యంలో భారీపోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గడప - గడపకు మనప్రభుత్వం

**- ఎంఎల్‌ఏ తొగురు ఆర్థర్**



**పగిడ్యాల, అక్టోబరు 13, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం నెహ్రూనగర్ -1, సచివాలయ పరిధిలోని పాతకొండ ప్రాగటూరు గ్రామంలో 3వ రోజు శుక్రవారం గడప - గడపకు మన ప్రభుత్వంకార్యక్రమంలో ఎంఎల్‌ఏ తొగురు ఆర్థర్ పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ గ్రామ ప్రజల సమస్యలపై ఆరాతీశారు. దీర్ఘకాలంగా ఏమైనా సమస్యలు వుంటే తమ దృష్టికితెస్తే పరిష్కరిస్తామనీ ఎంఎల్‌ఏ తెలిపారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అందన్‌వాడీ కేంద్రం సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భారతి, మండల అభివృద్ధి అధికారి బివి. రమణ, మండల విద్యాశాఖాధికారి పి. సుభాన్, మండల ఏఈ వెంకటేశ్వర్లు, ఎపిఓ మద్దిలేటి, ఎపిఎం శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి వీరన్నయాదవ్, వేల్ఫేర్ అసిస్టెంట్ రాజశేఖర్, రాష్ట్రగృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ శ్రీమతి గంగిరెడ్డి రమాదేవి, జిల్లా ఎస్సీ ఎల్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు సగినేల వెంకటరమణ, వైసిపి నాయకులు సాయివిజయ, శ్రీనాథ్‌రెడ్డి, ధర్మె ంద్రనాయుడు, శ్రీనివాసగౌడు, వైసీపి జిల్లా కార్యవర్గ సభ్యులుపైపాలెం ఇనాయతుల్లా, నందికొట్కూరు సింగిల్‌విండో అధ్యక్షులు చదమాల బాలస్వామి, తమ్మడ పల్లి విక్టర్, విశ్రాంత పోలీస్ అధికారి పెరుమాల జాన్, భూషిగౌడు, ఉదయకిరణ్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బాపురంలో లోపించిన పారిశుద్ధ్యం

**:- ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



**హాలహర్వి, అక్టోబరు 13, ప్రభాతవార్త :** గ్రామాల్లో పారిశుద ్ధ్య పనులు అటకెక్కాయి. అధికారులు, ఆరోగ్య సిబ్బంది గ్రామాల గురించి పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో ఎటు చూసినా మురికినీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి. రోడ్లపై, ఇళ్లపక్కన మురుగునీరు నిల్వ ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఎస్‌సి కాలనీ, బిసి కాలనీలో రోడ్లపై గ్రామంలో ఏ కాలనీకి వెళ్లినా ఇదే దుస్థితి కనిపిస్తుందని పారిశుధ్య పనులు చేపట్టాలని పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాపురం, నిట్రవట్టి గ్రామాల్లో పారిశుద్ ్ధ్య నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**పారిశుద్ ్ధ్య పనులు చేపడతాం :- ఎంపిడిఓ ఆంటోని**

బాపురం గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తాం. మండలంలోని ప్రతి గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. బాపురం గ్రామంలో సిసిరోడ్లు, డ్రైనేఈ కాలువల నిర్మాణం కోసం నిధులు మంజూరుకు జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపించాం నిధులు మంజూరైతే సిసిరోడ్లు, డ్రైనేజీ కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

## గడప గడపకు సంక్షేమ ధ్యేయం



**నందవరం, అక్టోబరు 13, ప్రభాతవార్తః** రాష్ట్రంలో ప్రతి గడప గడపకు సంక్షేమం ధ్యేయంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి చేపడుతున్నారని ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎమ్మెల్యే తనయుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన నందవరంలో ఐదవ రోజు మండల అధ్యక్షుడు జె శివారెడ్డిగౌడ్ అధ్యక్షతన సచివాలయం 3లో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది ఆ సంక్షేమ పథకాలు ప్రతిఒక ్క నిరుపేదకు అందుతూన్నయా లేదా అని తెలుసుకోవడం కోసమే గడప గడప కార్యక్రమం నిర్వహించామన్నారు. సంక్షేమఫలాలు అందిన ప్రతిఒక్కరు జగన్‌మోహన్‌రెడ్డికి అత్మీయులుగా నిలుస్తు వచ్చే ఎని ్నకల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట సావిత్రి, ఎండిపిఓ దశరథరామయ్య, ఎపిఎం వీరన్న, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ వెంకటరాముడు, పంచాయితీ సెక్రెటరీ ప్రసాద్, జడ్పిటిసి నిఖిల్ చక్రవర్తి, ఎంపిటిసిలు, వైసీపీ నాయకులు రమేష్‌గౌడ్, దత్తాత్రేయగౌడ్, ఎల్లాగౌడ్, బసవరాజ్ గౌడ్, మీసాల సంపత్‌గౌడ్, వార్డు మెంబర్లు, రామాంజనేయులు, సుగురప్ప, డీలర్ బంగారి, గొల్ల గోపాల్, మాల జయపాల్, బుడ్డ పంపయ్య, ఆదాం, శాంతిరాజు, సుందర్‌రాజు, భాస్కర్, గ్రామ వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## భాష్యం పాఠశాలలో దసరా సంబరాలు



**కర్నూలుకలెక్టరేట్, అక్టోబర్13, ప్రభాతవార్త:** స్కూల్ పిల్లలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత ్వం దసరా సెలవులు ప్రకటించినందున బాలాజీనగర్ భాష్యం పాఠశాలలో ముందస్తు దసరా ఉత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఈ ఉత్సవాలల్లో విద్యార్థులు బుర్రకథ, పాటలు, నృత్యాలు మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు పాఠశాల యాజమాన్యం నిర్వహించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుసుమ మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా దేవినవరాత్రులు మరియు విజయదశమి పండుగ ఔనత్యాన్ని పిల్లలకు తెలియజేసి స్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాష్యం పాఠశాల చైర్మన్ రామకృష్ణ, రాయలసీమ జోన్ సీఈవో అనిల్ కుమార్ పిల్లలు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ సఖ్యత మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ‘అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య ..’

**:- నివాళి అర్పించిన జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల**



**కొలిమిగుండ్ల, అక్టోబరు 13, ప్రభాతవార్త :** మండలంలోని కొండమీదపల్లె గ్రామానికి చెందిన యువ రైతు గజ్జల శ్రీనివాసరెడ్డి(38) అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. తనకున్న 8ఎకరాల పొలంతో పాటు మరో 5ఎకరాలు పొలం కైలుకు తీసుకొని వ్యవసాయం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో చేసిన అప్పులు ఎలా తీర్చలేక గురువారం శనగ గుళికలు మింగి ఆత్మహత్యాకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం అనంతపురం తరలిస్తుండగా మృతి చెందినట్లు వాపోయారు. ఎస్ఐ రమేష్‌రెడ్డి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి కొండమీదపల్లె గ్రామానికి చేరుకొని మృతుడికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి, అండగా వుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లాయర్ మహేశ్వరరెడ్డి, నంద్యాల శివరామిరెడ్డి, పేరం సూర్యనారాయణరెడ్డి, జయానాయక్ తదితరులు నివాళులర్పించారు.

## చంద్రబాబును అరెస్టు చేసి పైశాచికానందం పొందుతున్న సి.యం.-మాండ్ర



**నందికొట్కూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** ఎటువంటి ఆధారాలులేని స్కిల్ స్కాం కేసు అంటు టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టు చేయించి రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్‌మోహన్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని నంద్యాల పార్లమెంట్ తెలుగదేశం పార్టీ నాయకులు మాండ్ర శివానందరెడ్డి విమర్శించారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు సి. యం. రాజకీయ కక్షతో ప్రతిపక్షాల నాయకులను ఇబ్బందులు పెడుతున్నాడని, స్కిల్ స్కాంలో ఇంత వరకు ఒక్క ఆధారం చూపలేక పోయారని, ఒక కేసులపై కేసులు పెడుతు ప్రతి పక్షాలను అణగదొక్కేందుకు జగన్ కుట్రలు చేస్తున్నాడని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికలలో 151 కాదు 15 సీట్లు కూడ రావని మాండ్ర తెలిపారు. అనంతరం బాబుతో నేను పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి. వీరం ప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి, ఐటిడిపి ముర్తుజావలి, న్యాయవాది నాగముని, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, గిత్తా జయసూర్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతం వైసీపీ ప్రభుత్వం



**నంద్యాల క్రైం, అక్టోబరు 13, ప్రభాతవార్తః** పేదల పక్షాన వైసీపీ ప్రభుత్వం నిలిచిందని మరోక్కసారి వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారం చేపట్టినప్పటి నుంచి పేదల కోసం ఎనో ్న సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సాంఘీకంగా, ఆర్థికంగా బలోపేతం చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని 27వ వార్డు దేవనగర్‌లో 155వ రోజు గడప గడప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆవార్డు కో-అప్సన్ సభ్యురాలు శోభారాణి, ఇంచార్జీ బాష, 34వ వార్డు ఇంచార్జీ జాకీర్ వుశేన్ అధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాలు ప్రవేశపెట్టి క్రమం తప్పకుండా అర్హులైన ప్రతి లబ్దిదారులకు అందజేశామన్నారు. అలాగే కులమతాలకు రాజకీయాలకు తావులేకుండా అందరికి సంక్షేమ పథకాలను అందించామని ఈనాడు గర్వంగా చెప్పుకుంటున్నామన్నారు. పేదల ఆరోగ్య రక్షణపై ప్రత్యేక శ్రద్ద వహించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ పేదలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్ పాంషావలి, షాదిక్‌బాషా, మేస చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ అమృతరాజు, లక్ష్మీనారాయణ, కిరణ్, రవికుమార్, డి ఇమ్మానియేలు, ముత్తయ్య, ఎస్ రవికుమార్, కరిముల్లా, మోహన్, ఈశ్వర్, మున్సిపల్ అధికారులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంకాళమ్మవారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్13, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది. చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గందోదకం, పుష్పోదకం, విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## దసరా మహోత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్13, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో అక్టోబర్ 15 నుండి 24 వ తేది వరకు దసరా మహోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్న నేపథ్యంలో శుక్రవారంనాడు పార్లమెంఉ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డిని, నంద్యాల జిల్లా సర్వోన్నతాదికారి డా. మనజీర్ జిలాని సమూన్‌ను, నంద్యాల జిల్లా ఎస్.పి రఘువీర్‌రెడ్డిని, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్‌ను శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాదికారి డి. పెద్దిరాజు కలసి ఉత్సావాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగాప్రముఖులకి అర్చకస్వాములు వేద అశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేయడం జరిగింది.

## వైసిపి హయంలో పేదోడి వైద్యానికి పెద్దపీట



**పెద్దకడబూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్ళ కాలంలో పేదోడి వైద్యానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి పెద్దపీట వేశారని దీంతో సామాన్యుడికి సైతం కార్పొరేట్‌స్థాయి వైద్యం అందుతోందని వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పురుషోత్తరెడ్డి, మండల కన్వీనర్ రాంమోహన్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గవిగట్టు గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను వారు పరిశీలించారు. వైద్య పరీక్షలు చేసిన ప్రజలకు అందిస్తున్న మందుల వివరాలను డాక్టర్లచేత అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ క్యాంపుల్లో వైద్యులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరగుతుందన్నారు. అవసరమైన వారిని జిల్లాస్థాయి ఆసుపత్రులకు రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, రవిచంంద్రరెడ్డి, గజే ంద్రరెడ్డి, చంద్రశేఖర్ ఆచారి, గాదిరెడ్డి, మహదేవ్, మునిస్వామి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మెరుగైన చికిత్స అందించాలని ఎల్లమ్మ అవ్వకు పూజలు



**ఆదోని రూరల్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు మెరుగైన చికిత్స అందించాలని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ శుక్రవారం ఎల్లమ్మ కొండలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టు అయిన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రాణాలకు ముప్పు పొంచి ఉందన్నారు. అలాగే చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అపరిశుభ్రమైన జైలులో చంద్రబాబును నిర్బంధించడం హృదయ విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చంద్రబాబు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. చంద్రబాబు క్షేమం గురించి వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేసినందుకు ఆయనకు తక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య సహాయం అందించాలన్నారు. చంద్రబాబు ఆరోగ్యం గురించి కుటుంబ సభ్యులంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారని తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఉమ్మడి కర్నూలు జిల్లాల ముఖ్య నాయకుల సమావేశం



**బనగానపల్లెరూరల్, అక్టోబర్13, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం జిల్లాలో పార్టీ అనుసరించాల్సిన కార్యక్రమాలు మరియు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు సంబంధించి టీడీపీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల్ల రాజశేఖర్ గౌడ్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, టీజీ భరత్, ధర్మవరం సుబ్బారెడ్డి, పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, గౌరు వెంకటరెడ్డి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడును ఈ వైసీపీ ప్రభుత్వం కుట్రపూరితంగానే అక్రమ కేసులు బనాయించి ఆయనను విచారణకు అని తీసుకువెళ్లి దాదాపు నెలరోజులకు పైగా జైలులో ఉంచారన్నారు. ఇందులో భాగంగానే చంద్రబాబు నాయుడును రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారని తెలియజేశారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబు అనారోగ్యానికి గురికావడం జరిగిందని అలాగే ఆయన ఆరోగ్య పరిస్థితి విషయమిస్తున్న కూడా సంబంధిత అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం పై తీవ్రంగా మండిపడ్డారు. అలాగే ఆయన ఏదైనా ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ చంద్రబాబుకు ఏమైనా జరిగితే ఈ వైసీపీ ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు

**- సెబ్ సిఐ వెంకట్, ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు**

**- 600లీటర్ల బెల్లం ఊట, 20లీటర్ల నాటుసారా ధ్వంసం**



**ఆలూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త :** ప్రశాంతమైన గ్రామాల్లో ఎవరైనా అక్రమ మద్యం తరలిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని సెబ్ సిఐ వెంకట్, ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆలూరు నియోజకవర్గం హొళగుంద మండల పరిధిలోని కొత్తపేట, నెరణికి తాండ పరిసర ప్రాంతాల్లోని కొండ గుహల్లో అక్రమంగా తయారు చేస్తున్న 600లీటర్ల బెల్లం ఊట, 20లీటర్ల నాటుసారాను ధ్వంసం చేశారు. అలాగే కర్ణాటకకు చెందిన 90ఎంఎల్ 96టెట్రాప్యాకెట్లు స్వాధీనం చేసుకుని ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి దసరా బన్నిఉత్సవాల సందర్భంగా దాడులు చేపట్టినట్లు తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుండి దేవరగట్టు బన్ని ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఎవరైనా అక్రమ మద్యం తరలిస్తే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో హొళగుంద ఎస్ఐ శ్రీనివాసులు, కానిస్టేబుళ్ల వీరాంజిరెడ్డి, నాగేంద్ర, సెబ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీల్లో మోసాలకు పాల్పడిన భార్యభర్తలకు ఇంక్రిమెంట్లు నిలిపివేత




**నంద్యాల విద్య, అక్టోబరు 13, ప్రభాతవార్తః** ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2017లో ఉపాధ్యాయుల సాధారణ బదిలీలు జరిగాయి. ఆ బదిలీల్లో ఫౌజ్ క్యాటగిరి మరియు ప్రిఫరెన్షియల్ క్యాటగిరిలో తప్పుడు ధృవీకరణ పత్రాలతో మోసాలకు పాల్పడి విద్యార్థులకు ఇంక్రిమెంట్లు నిలిపివేసినట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయని బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కొప్పెర సతీష్‌కుమార్ తెలిపారు. వీటి విషయంపై జిఓనం.32, రూల్ నంబర 23 ప్రకారం ఏవరైనా మోసాలకు పాల్పడితే అట్టి ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని, నాల్గవ క్యాటగిరిలో వేయాలని ఆయన అరోపించారు. భార్యభర్తలైన ఉపాధ్యాయులు తప్పుచేశారని అధారాలతో సహా ఉన్నతాధికారులకు పలు ఫిర్యాదులు చేశామన్నారు. తప్పుచేసిన వారికి నేటికి పనిష్‌మెంటు ఇవ్వకుండా కర్నూలు విద్యాధికారులు కాలయాపన చేస్తున్నారన్నారు. 6 సంవత ్సరాల తరువాత ఇంక్రిమెంట్లు నిలిపివేత ఫనిష్‌మెంటు ఇచ్చారని ఇందుకు బాధ్యులైన కడప అర్జేడి, నంద్యాల ఎంఇఓ, కర్నూలు డిఇఓ కారా ్యలయ సిబ్బందిపై చర ్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఏపీ హైకోర్టులో ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిటిఎఫ్ నేతలు, జయపాల్, ఓబయ్య, సంజీవ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించండి

**కౌతాళం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ, పార్టీలకతీతంగా అందించాలని వైసిపి యువజన నాయకులు వై. ప్రదీప్‌రెడ్డి అధికారులను అదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని వీర్లదిన్నె గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయనపాల్గొన్నారు. గ్రామంలోని ప్రతిఇంటికి తిరిగారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అరాతీశారు. సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అంటూ వాకబుచేశారు. ఎస్‌సి కాలనీలో మట్టి డ్రైనేజీ వలన ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు ప్రదీప్‌రెడ్డి దృష్టికి తెలిపారు. వెంటనే స్పందించిన ప్రదీప్‌రెడ్డి తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపట్టి సమస్య పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కాబట్టి గ్రామంలో ఎటువంటి



సమస్య ఉన్నా తమదృష్టికి తెలపాలన్నారు వైసిపి నాయకులు గురునాథ్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, విఆర్ఓ కుమార్‌గౌడ్, ఉమేష్‌స్వామి, దశరథ్‌రెడ్డి, గిరీష్ స్వామి, మధుసుదన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కరీం, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.